

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 346 | హైదరాబాద్ | మంగళవారం | 03-06-2025 | పేజీలు: 08


సీఎంతో భేటీలో మంత్రులు

5న క్యాబినెట్ భేటీకి నిర్ణయం

# ప్రభుత్వంపై వ్యతిరేకత నిజం!



2

రుణమాఫీ, రైతుభరోసాకు ఆశించిన మైలేజ్ రాలేదు | 4న ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి, శాఖల మార్పుపై చర్చ

## అయిదో తేదిన రాలేను 11న వస్తా

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం..**

**ఈ నెల 5న కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరుకావొద్దని నిర్ణయం..**

**ఈ నెల 11న కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరుకానున్న కేసీఆర్..**

**కేసీఆర్ కోరికను అంగీకరించిన కాళేశ్వరం కమిషన్..**



2

## బహిరంగ చర్చకు సిద్ధమా..?

హరీష్ రావుకు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్

పదేళ్ల పాలన, 18 నెలల పై చర్చకు ఎక్కడికైనా వస్తా

అభివృద్ధి ,సంక్షేమం కాంగ్రెస్ కు రెండు కళ్లు

శాస్త్రీయ కుల గణనతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

ఎస్సీ వర్గీకరణ దేశానికే మార్గదర్శకం

రూ.500 వరి బోనస్ తో సన్న బియ్యం ఉత్పత్తి

మహిళలకు తప్పకుండా అవకాశాలు కల్పిస్తాం



**హైదరాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**

పదేళ్ల బీఆర్ ఎస్ పాలన, 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై చర్చించేందుకు తాను రెడీగా ఉన్నానని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. మాజీ మంత్రి హరీష్ రావు తన సవాల్ ను స్వీకరించాలన్నారు. ఎక్కడికి రావాలని పిలిచినా, వస్తానని పీసీసీ చీఫ్ వెల్లడించారు. సోమవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ...బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ భూములను

...మిగితా 2లో



3

## రాబోయే ఎన్నికల్లో ఒంటిరిగానే పోటీ

- బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదు
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వందసీట్లతోఅధికారంలోకి..
- తెలంగాణకు శాపం కాబోతున్న బనకచర్ల ప్రాజెక్టు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి కృష్ణాలో వాటా వాడుకునే తెలివి లేదు
- సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటాం
- బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్ లో పేర్లు నమోదు
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



2

## భారత్ దెబ్బ అదుర్స్..

- పాకిస్తాన్‌లో తీవ్ర నీటి సంక్షోభం..
- వ్యవసాయానికి కటకట..
- సింధు జలాల ఒప్పందం రద్దుతో పెరిగిన ఇబ్బందులు..

## రెవెన్యూ వ్యవస్థలో మరో ముందడుగు

రెవెన్యూ వ్యవస్థలో మరో ముందడుగు

ప్రజల వద్దకే రెవెన్యూ అధికారులు

నేటి నుంచి 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు

మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హితవు




2

కూకట్‌పల్లిలో డ్రగ్స్..

## ఏపీకి చెందిన ఆరుగురు అరెస్ట్

- కూకట్‌పల్లిలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠా అరెస్ట్..
- ఏపీకి చెందిన ఆరుగుర్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు..
- అరెస్టైన వారిలో తిరుపతికి చెందిన ఓ కానిస్టేబుల్ ఉన్నట్లు వెల్లడి..



2

పదేళ్ల నిర్లక్ష్యాన్ని

## చక్కదిద్దుతున్నాం

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ లక్ష్యం

మహిళలకు క్యూఆర్ కోడ్ తో ఉచిత వైద్య పరీక్షలు

ఏడాదిలోపే రుణ మాఫీ చేశాం సీఎం రేవంత్ రెడ్డి

1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం

ప్రపంచంతో పోటీ పడేలా 2047 డాక్యుమెంట్



3

## నేనెందుకు కలుస్తా

- పెళ్లిళ్లు, చావుల వద్ద తప్పా ఎక్కడా కలవలేదు
- అవినీతి, అక్రమాలపైన చర్యలు తీసుకున్నారా?
- ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయింది
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- ఎంపీ ఈటల రాజేందర్



3

అధికారంలో ఉన్నా లేకపోయిన

## తెలంగాణ అభివృద్ధే ధ్యేయం

- మళ్లీ మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తాం
- తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- అగ్రరాజ్యం అమెరికా గడ్డపై అతిపెద్ద రాజకీయ సభ
- డల్లాస్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ సభ



2

# కూకట్‌పల్లిలో డ్రగ్స్.. ఏపీకి చెందిన ఆరుగురు అరెస్ట్

- కూకట్‌పల్లిలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠా అరెస్ట్..
- ఏపీకి చెందిన ఆరుగుర్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు..
- అరెస్టైన వారిలో తిరుపతికి చెందిన ఓ కానిస్టేబుల్ ఉన్నట్లు వెల్లడి..

**హైదరాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ మహానగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం రేపుగుతుంది. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను ఎస్‌ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అద్దంకి నుంచి వచ్చి కూకట్‌పల్లిలోని వివేకానంద నగర్ కాలనీలో డ్రగ్స్ విక్రయిస్తున్నారు ఈ నిందితులు. కాగా, పక్కా సమాచారంతో దాడి చేసిన ఎస్‌ఓటీ పోలీసులు.. ఆరుగురు డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేశారు. ఇక, ఈ నిందితుల నుంచి సుమారు 800 గ్రాముల ఎపిడ్రిన్, హెరాయిన్, 5 మొబైల్ ఫోన్లు, రూ.50 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ డ్రగ్ ముఠాలో తిరుపతికి చెందిన ఓ కానిస్టేబుల్ ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నట్లు హైదరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు వెల్లడించారు.



మరోవైపు, సికింద్రాబాద్ లో కూడా భారీగా డ్రగ్స్ ను టీఎస్ నాబ్ పట్టుకుంది. నైజీరియాకి చెందిన ఇమాన్యుయల్ ను అదుపులోకి తీసుకున్నారు. ఇమాన్యుయల్ నుంచి 150 గ్రాముల కొకైన్ పాటు ఎక్స్టసీ పిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. రెండు కోట్ల పైచిలుకు డ్రగ్స్ ని స్వాధీనం చేసుకున్నారు టీఎస్ నాబ్ సిబ్బంది. చదువుకోవడానికి ఇండియాకు వచ్చి డ్రగ్స్ అమ్ముతున్న ఇమాన్యుయల్.. ఇండియా నుంచి వస్త్రాల ఎగుమతి పేరుతో డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు. ఒకడంత వస్త్రాల ఇంపోర్ట్ ఎక్స్ పోర్ట్ పేరుతో డ్రగ్స్ బిజినెస్ కొనసాగించాడు. ఒక్క నెలలోనే కోటి రూపాయలకు పైచిలుకు డ్రగ్స్ ను ఈ నైజిరియన్ అమ్మినట్లు తేలింది. ఇండియా నైజీరియా మధ్య పలుమార్లు తిరుగుతూ డ్రగ్స్ స్మగ్లింగ్ చేశాడని టీఎస్ నాబ్ అధికారులు వెల్లడించారు.

# భారత్ దెబ్బ అదుర్స్..

**నేషనల్‌బ్యూరో జూన్ 02(ప్రజాక్షేత్రం):**

పాకిస్తాన్‌కి కొత్త సంక్షోభం వచ్చి పడింది. ఇప్పటికే ఆర్థిక సంక్షోభం, తిరుగుబాటు, ఉగ్రవాదంతో సతమతం అవుతున్న ఆ దేశాన్ని ఇప్పుడు “నీటి సంక్షోభం” భయపెడుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాతభారత్ 1960నాటి “సింధుజలాలఒప్పందం” నిలిపేసింది.దీనిప్రభావంప్రస్తుతంపాకిస్తాన్‌లోస్పష్టంగాకనిపిస్తోంది.సింధు,జీలం,చీనాబ్‌నదులతోకూడిన సింధునదివ్యవస్థలోనీటికొరతకనిపిస్తోంది.పంజాబ్ ప్రావిన్స్‌లో ఖరీఫ్(వానాకాలం పంటల) విత్తేకాలం దగ్గరపడుతున్ననేపథ్యంలోనీటిసమస్యతీవ్రమైంది.

పాకిస్తాన్ లోని రెండు ముఖ్యమైన ఆనకట్టలు సింధు నదిపై ఉన్న తర్బెలా, జీల్ నదిపై ఉన్న మంగ్లాలో నీరు తగ్గపోతున్నట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు. తీవ్రమైన వేడి వాతావరణం నీటి కొరతకు ఒక కారణం కాగా, ఇక చీనాబ్ నది నీటిని భారత్ సమర్థవంతంగా అడ్డుకోవడంతో పాకిస్తాన్ కష్టాలు మరింత పెరిగాయి. పాకిస్తాన్ ప్రభుత్వం విడుదల చేసిన తాజా డేటా ప్రకారం, జూన్ 02, 2025 నాటికి సింధు నదీ వ్యవస్థలో (పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్ లోపల) నీటి లభ్యత 2024 జూన్ 02తో పోలిస్తే 10.3 శాతం తగ్గింది. నైరుతి రుతుపవనాలు ప్రారంభానికి ఇంకా కనీసం నాలుగు వారాల సమయం ఉన్నందున రాబోయే వారాల్లో ఈ పరిస్థితి మరింత దిగజారవచ్చని తెలుస్తోంది.సింధు నదీ వ్యవస్థ అథారిటీ (IRSA) ప్రకారం, జూన్ 2, 2025 నాటికి పంజాబ్ ప్రావిన్స్‌లో మొత్తం నీటి లభ్యత కేవలం 1,28,800 క్యూసెక్కులు, ఇది గత సంవత్సరం అదే నెలలో అందుబాటులో ఉన్న నీటి కంటే 14,800 క్యూసెక్కులు తక్కువ. ఖరీఫ్ విత్తే కాలం ప్రారంభమైనందున, నైరుతి రుతుపవనాలు జూన్ చివరి నాటికి పంజాబ్ ప్రావిన్స్ చేరుకునే అవకాశం లేకపోవడంతో నీటి కొరత ఆ దేశ రైతులకు పెద్ద విపత్తగా మారొచ్చు. గత నెలలో పాకిస్తాన్ ఈ వేసవిలో 21 శాతం నీటి కొరత ఉంటుందని అంచనా వేసింది. దీంతో నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని అక్కడి అధికారులు సూచించారు. పాకిస్తాన్ పంజాబ్, సింధ్ ప్రావిన్సులకు కీలకమైన రెండు ప్రాజెక్టుల్లో ప్రత్యక్ష నిల్వలో 50 శాతం నీటి కొరత ఉంటుందని ఇస్లామాబాద్ కూడా అంచనా వేసింది. గత వారం తజకిస్తాన్ పర్యటనకు వెళ్లిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సింధు జలాలపై ఆందోళన వ్యక్తం చేశారు పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ సింధు జలాల ఒప్పందాన్నినిలుపుదలచేసింది.భారతప్రధానినరేంద్ర మోడీమాట్లాడుతూ.. “నీరు,రక్తంకలిసిప్రవహించదు” అని స్పష్టం చేశారు. పాక్ ఉగ్రవాదాన్ని ఆపితేనే నీటిని విడుదల చేస్తామని చెప్పకనే చెప్పారు. 1960 నాటి సింధు జలాల ఒప్పందంపై భారత్‌దే తుది నిర్ణయం కాబట్టిపాకిస్తాన్‌లోనీటికొరతఏర్పడేఅవకాశంఉంది.

ఈ ఒప్పందం పశ్చిమ నదులను (సింధు, జీలం, చీనాబ్) పాకిస్తాన్‌కు మరియు తూర్పు నదులను (రవి, బియాస్, సట్లెజ్) భారతదేశానికి కేటాయిస్తుంది. అదే సమయంలో ఇరు దేశాలు నీటి మట్టాలు, ప్రాజెక్టుల వివరాలు ఇచ్చిపుచ్చుకోవాలి. అయితే, ప్రస్తుతం భారత్ ఒప్పందం నిలిపేయడంతో పాకిస్తాన్‌తో ఎలాంటి డేటా పంచుకోవడం లేదు. భారత్ నీటి మట్టాల గురించి ముందస్తు సమాచారం ఇవ్వకపోతే, పాకిస్తాన్‌కి కరువు, వరద పరిస్థితులపై అవగాహన ఉండదు. ఫలితంగా వర్షాకాలంలో వరదలు సంభవిస్తే పాక్ తీవ్రంగా నష్టపోవడం ఖాయం.

# ప్రభుత్వంపై వ్యతిరేకత నిజం!

- రుణమాఫీ, రైతుభరోసాకు ఆశించిన మైలేజ్ రాలేదు
- సీఎంతో భేటీలో మంత్రులు
- 4న ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి, శాఖల మార్పుపై చర్చ
- 5న క్యాబినెట్ భేటీకి నిర్ణయం

**హైదరాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**



రైతు రుణమాఫీ, రైతు భరోసాకు ఆశించిన మైలేజీ రాలేదని ముఖ్యమంత్రి, మంత్రులు అంతర్మథనం చెందుతున్నట్టు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పార్టీ రాష్ట్రవ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ప్రత్యేకంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్యనేతలతో సమావేశం కావడం, ప్రభుత్వం, మంత్రుల పనితీరుపై వివరాలు సేకరిస్తుండటంపై చర్చించినట్టు తెలిసింది. పలువురు మంత్రుల వ్యక్తిగత వ్యవహారాలు, వాటి పర్యవసానాలపైనా వాడివేడిగా చర్చ సాగినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. కొందరు మంత్రుల పనితీరు బాగాలేదని, మెరుగుపడాల్సిందేనని సీఎం స్పష్టం చేసినట్టు సమాచారం.

అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని హెచ్చరించినట్టు తెలిసింది. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంలో చాలా వెనుబడ్డామని,అందరూ సమాన బాధ్యత తీసుకోవాలని మంత్రులకు సూచించినట్టు చెప్పుకుంటున్నారు. ఇక ఉద్యోగుల నుంచి ప్రభుత్వానికి సహకారం తగ్గుతున్నదని, రెండు డీఏలు ఇస్తే బాగుంటుందని సూచించగా, క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుందామని చెప్పినట్టు తెలిసింది. ఈ నెల 5వ తేదీన క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వానకాలం సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసంపై మంత్రులు అందించిన నివేదికపైనా సమావేశంలో చర్చించారు. అనర్హులకు రాజీవ్ యువ వికాసం అందకుండా చూడాలని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పూర్తిస్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని, ఈ అంశంపై క్యాబినెట్‌లో చర్చించాలని నిర్ణయించారు. రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకుని ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

**4న ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి?**

సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 4న ఢిల్లీకి వెళ్లనున్నట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానంతో కీలక చర్చలు జరిపే అవకాశం ఉన్నదని సమాచారం. ఢిల్లీ పెద్దలు సూచించిన జాబితాకు సీఎం ఆమోదం తెలిపిన నేపథ్యంలో, మంత్రివర్గ విస్తరణపై 4న ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నదని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మరోవైపు ఇప్పుడున్న మంత్రుల శాఖల మార్పుపైనా నిర్ణయం తీసుకోవచ్చని సమాచారం. మంత్రుల తొలగింపుపై అధిష్ఠానం నుంచి ఎలాంటి స్పష్టత రాలేదని తెలిసింది.

# అయిదో తేదిన రాలేను 11న వస్తా

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం..
- ఈ నెల 5న కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరుకావొద్దని నిర్ణయం..
- ఈ నెల 11న కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరుకానున్న కేసీఆర్..
- కేసీఆర్ కోరికను అంగీకరించిన కాళేశ్వరం కమిషన్..

**హైదరాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతున్న మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసుల వ్యవహారంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరుకావాల్సిన తేదీ మారింది. తాను జూన్ 5న విచారణకు హాజరు కాలేనని, ఆ రోజుకు బదులుగా జూన్ 11న తప్పక హాజరవుతానంటూ తాజాగా కేసీఆర్ కమిషన్‌కు సమాచారం అందజేశారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న కమిషన్ అందుకు అంగీకరించింది. అయితే ఈ నెల 6న మాజీ మంత్రి ఈటల రాజేందర్, 9న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సైతం విచారణకు హాజరు కావాల్సి ఉండగా యథావిధిగా విచారణను ఎదుర్కొంటారా? లేక వీరు కూడా గడువు కోరుతారా? అనేది ఆసక్తిగా మారింది. ఒకవేళ వీరిద్దరూ హాజరైతే చివరగా కేసీఆర్ కమిషన్ ముందుకు రానున్నారు.

**ఆ ఇద్దరి తర్వాత వెళ్లాలనా?!..**

విచారణకు మరింత సమయం కావాలని కేసీఆర్ కోరడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిగా మారింది. నోటీసులు అందిన తర్వాత కేసీఆర్‌తో హరీశ్‌రావు వరుసగా భేటీలు కావడంపాటు విచారణకు హాజరవుతామనే మెసేజ్ ఇచ్చారు. కాళేశ్వరానికి సంబంధించి అన్ని వివరాలు పీసీ ఘోష్ ఎదుట ఉంచుతారని, ఇదే సమయంలో తమపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించేలా కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టతను చాటిచెప్పేలా హరీశ్‌రావు చేత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇప్పించబోతున్నారనే ప్రచారం జరిగింది. ఇంతలో చివరి నిమిషంలో కేసీఆర్ తన మనసు మార్చుకోవడం వెనుక పక్కా వ్యూహం ఉందనే వాదన ఒకటి తెరపైకి వస్తోంది. తొలుత ఫిక్స్ చేసిన షెడ్యూల్ ప్రకారం ముందు కేసీఆర్ విచారణకు హాజరుకావాల్సి ఉంటే ఆ తర్వాత ఈటల, హరీశ్ విచారణ ఎదుర్కోవాల్సి ఉంది. తొలుత తాను వెళ్లడం కంటే ముందు హరీశ్‌రావును విచారణకు పంపడం ద్వారా కమిషన్ విచారణ శైలి, ఏయే అంశాలపై దృష్టి పెట్టిందనేది ముందుగానే ఓ అంచనాకు రావచ్చనే వ్యూహంలో భాగంగానే గడువు కోరారా? అనే టాక్ వినిపిస్తోంది. మరోవైపు గతంలో విద్యుత్ కమిషన్ విషయంలో లేఖ ద్వారా తన అభిప్రాయాలను పంచుకున్నట్లు పీసీ ఘోష్ కమిషన్ విచారణను సైతం లేఖతోనే సరిపెట్టే ప్రయత్నమేమైనా చేస్తారా? అనేది వేచి చూడాలి.

**హరీశ్‌రావు పీపీటీ వాయిదా...**

కాళేశ్వరం అంశంలో బీఆర్ఎస్‌పై ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో కాళేశ్వరం విశిష్టత, ప్రాముఖ్యత వివరించేందుకు హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు సిద్ధమయ్యారు. ఇవాళ మధ్యాహ్నం తెలంగాణ భవన్‌లో ఈ పీపీటీ జరగాల్సి ఉండగా హరీశ్‌రావు తెలంగాణ భవన్‌కు వచ్చినప్పటికీ పీపీటీ మాత్రం నిర్వహించలేదు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం ఏంటి? ఇందులో ప్రభుత్వం చేస్తున్న కుట్ర ఏంటో ప్రజలకు వివరిస్తామని బీఆర్ఎస్ ప్రకటించింది. కానీ అనూహ్యంగా కేసీఆర్ విచారణకు గడువు కోరడం, హరీశ్‌రావు పీపీటీని వాయిదా వేయడం చర్చగా మారింది. కేసీఆర్ విచారణకు గడువు కోరినంత మాత్రాన ప్రజల్లోకి తమ వాయిస్ తీసుకువెళ్లే అవకాశం ఉండే పీపీటీని ఎందుకు వాయిదా వేసుకోవాల్సి వచ్చిందనేది సొంత పార్టీలో చర్చనీయాశంగా మారింది.

# అధికారంలో ఉన్నా లేకపోయిన తెలంగాణ అభివృద్దే ధ్యేయం

**హైదరాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**

అమెరికాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అమెరికాలోని డాలస్ నగరంలోని డాక్టర్ పెప్పర్ ఎరీనాలో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు, బీఆర్ఎస్ రజతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్నారైలు పెద్దసంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల నాడు తెలంగాణ గడ్డ మీద ఎలాంటి ఉత్సాహం కనిపించిందో ఇవాళ డాలస్‌లో కూడా అదే జోష్ కనిపిస్తుందని అన్నారు. ఇవాళ జరుగుతున్నది ఒక వేడుక మాత్రమే కాదు.. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సర్వస్వాన్ని ధారపోసిన ప్రతి ఒక్కరి గురించి మాట్లాడుకునే సందర్భం ఇది అని అన్నారు.

‘ అభివృద్ధి, ఆత్మ గౌరవం, తెలంగాణ అస్తిత్వ లక్ష్యాల సాధన కోసం 20 సంవత్సరాల క్రితం ఒక స్వప్నం చిగురించింది. తెలంగాణ ప్రజల పోరాటాలతోనే చరిత్ర సృష్టించబడింది. తెలుగువారికి రెండు రాష్ట్రాలు కాదు, మూడు రాష్ట్రాలు ఉన్నాయని టెక్సాస్ ను చూస్తే అనిపిస్తోంది.’ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలను జరుపుకుందాం అనుకున్నప్పుడు తెలంగాణ ఎన్నారైలు ఏకగ్రీవంగా సూచించిన నగరం డాలస్ అని తెలిపారు. ఇవాళ తనకు అమెరికాలో ఉన్నట్టు అనిపించడం లేదని. వేలాదిగా తరలివచ్చిన ఎన్నారైలు, వాళ్ల ఉత్సాహాన్ని చూస్తుంటే హైదరాబాద్‌లో ఉన్నట్టే అనిపిస్తుందని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో 2015లో పెట్టుబడుల కోసం డాలస్ నగరానికి వచ్చానని గుర్తుచేశారు. ఆనాడు ఆత్మవిశ్వాసంతో.. భవిష్యత్తు మీద నమ్మకంతో.. తెలంగాణ తరపున కేసీఆర్ దూతలుగా మేము చెప్పిన మాటలు, చేసిన వాగ్దానాలు నెరవేర్చడంతో పాటు చెప్పనివి కూడా ఎన్నో చేసి చూపించినందుకు గర్వంగా అనిపిస్తుందన్నారు.

**మీలాగే బక్క పలచని మనిషి ఒక స్వప్నాన్ని చూశాడు**

జీవితంలో కలలు చాలా మంది అంటారు. కానీ కొందరే సాకారం చేసుకుంటారని కేటీఆర్ అన్నారు. ‘ ఒక విశ్వాసంతో, ఒక నమ్మకంతో, గుండె నిబ్బరంతో, తమ నమ్మకాన్ని పెట్టుబడిగా మలిచి స్వశక్తితో పైకి ఎదగడాన్ని చాలామంది అమెరికన్ డ్రీమ్ అంటారని.. మీరు ఎలా అయితే ఒక స్వప్నాన్ని చూశారో 2001 సంవత్సరంలో ఒక బక్క పలచని మనిషి కూడా ఒక కల కన్నాడు. ఆ కల తన కోసం కాదు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కోసం కన్నాడు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహాత్ముడి స్ఫూర్తితో.. బోధించు సమీకరించు పోరాడు అని చెప్పిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా.. ఐ హేవ్ ఏ డ్రీమ్ అని గర్జించిన మార్టిన్ లూథర్ కింగ్ స్ఫూర్తిగా చిమ్మచీకట్లలో ఒకే ఒక్కడుగా బయలుదేరి ఉద్యమ బాట నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపండి అని పిలుపునిచ్చిన ఒకే ఒక నాయకుడు కేసీఆర్. శూన్యం నుంచి సునామి సృష్టించి, తెలంగాణ మిషన్ ఇంపాజిబుల్ అన్న పరిస్థితి ని మిషన్ పాజిబుల్ అన్న పరిస్థితికి తెచ్చి ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్. ఆనాడు కేసీఆర్ పిలుపు మేరకు సకలజనులు ఏకమై అపూర్వ పోరాట సన్నివేశాలను ఆవిష్కరించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నారు.’ అని తెలిపారు.

**మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తాం**

అమెరికా గడ్డపై కూడా ఎన్నారైలు.. మాతృభూమి కోసం జై తెలంగాణ అని నినదించి తమ పోరాట స్ఫూర్తిని ఘనంగా చాటారని కేటీఆర్ అన్నారు. కుట్రలను ఛేదించి, కుతంత్రాలను ఎదిరించి, అవమానాలను అధిగమించి అవరోధాలను కూకటి వేళ్ళతో పెకిలించి ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయకత్వంలో ఏదైతే ఈ సుదీర్ఘ ప్రయాణం జరిగిందో ఇది దేశ రాజకీయ చరిత్రలోనే అత్యంత కీలకమైన రాజకీయ అధ్యాయమని తెలిపారు. మళ్లీ మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తామని.. తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు.

**మన ఆత్మగౌరవం ఆకాశమే హద్దుగా ఉప్పొంగింది**

‘ ఏ దేశమేగినా.. ఏ పీటమెక్కినా.. పుట్టిన గడ్డ పేరు వినగానే ఎవరికైనా పులకింత కలుగుతుంది. ఇక్కడ డల్లాస్ లో జై తెలంగాణ అని అందరూ నినదించినప్పుడు గుండెలనిండా మన ఆత్మగౌరవం ఆకాశమే హద్దుగా ఉప్పొంగింది.’ అని అన్నారు. ‘ మాతృభూమి మీద మమకారంతో ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి వందనం.. అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు’ తెలిపారు.

**పొజిషన్‌లో ఉన్నా.. అపోజిషన్‌లో ఉన్నా.. మాకు తెలంగాణనే ఫస్ట్!**

పదేళ్లపాటు ప్రభుత్వంలో ఉన్నప్పుడు దాన్ని బరువులా భావించలేదని.. బాధ్యతలా భావించామని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితోనే ప్రభుత్వాన్ని నడిపినందుకు అనితర సాధ్యమైన ఎన్నో విజయాలు సొంతమయ్యాయని అన్నారు. విడిపోతే విఫల రాష్ట్రం అవుతుందని హేళన చేసిన చోటనే విజయకేతనం ఎగరవేశామని.. మిమ్మల్ని పరిపాలించే నాయకులు ఉన్నారా అని గెలిచేసిన నోళ్ళతోనే మాకు కూడా మీలాంటి నాయకులు ఉంటే బాగుంటుందనిపించామని గుర్తుచేశారు. స్వరాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడంలో ఏ ఒక్క అవకాశాన్ని కూడా కేసీఆర్ నాయకత్వంలో వదులుకోలేదని తెలిపారు. మొన్నటి ఎన్నికల్లో ఓట్లల్లో వెనుకబడ్డాం కావచ్చు కానీ తెలంగాణను ప్రేమించడంలో ఎన్నటికీ వెనుకబడమని స్పష్టం చేశారు. పొజిషన్‌లో ఉన్నా అపోజిషన్ లో ఉన్నా కచ్చితంగా మాకు తెలంగాణ ఫస్ట్, ఇండియానే ఫస్ట్ అని తెలిపారు.

**ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తుంది**

అమెరికాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ మట్టి వాసనను మోసుకొచ్చి అగ్రరాజ్యంలో వెదజల్లుతున్న ప్రతిభావంతులు మీరు.. ఖండాలను దాటి వచ్చి తెలంగాణ జెండాను రెపరెపలాడిస్తున్నది మీ నైపుణ్యమని కొనియాడారు. ‘మీ విజ్ఞానం మీ దక్షతకు వందనం.. తెలంగాణ రత్నాలు మీరు. భారతజాతి ముద్దుబిడ్డలు మీరు. తెలుగు తేజాలు మీరు. ఉద్యోగాల్లో...వ్యాపారాల్లో... పారిశ్రామిక రంగంలో మీ సత్తాను, సమర్థతను ప్రదర్శిస్తూ వేల మైళ్ల దూరంలో రాణిస్తూ భారత మాత ముద్దుబిడ్డలుగా తెలంగాణ తెలివికి ప్రతీకలుగా నిలుస్తున్న మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.’ తెలిపారు.

నాటి ఉద్యమంలో అయినా.. పదేళ్ల ఉజ్వల ప్రయాణంలో అయినా తెలంగాణ ఎన్నారైలు పోషించిన పాత్ర అద్వితీయమని కేటీఆర్ కొనియాడారు. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ సువర్ణ అక్షరాలతో మీ పాత్ర లిఖించబడి ఉంటుందని తెలిపారు .ఇక్కడ కనిపిస్తున్న ఆడబిడ్డలు పుట్టిన గడ్డకు వేలాది మైళ్ల దూరంలో ఉన్నా ఏనాడు బతుకమ్మను మరిచిపోలేదని అన్నారు. బతుకునిచ్చిన తెలంగాణ తల్లిని కూడా మర్చిపోలేదన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కంటికి రెప్పలా కాపాడుతూ పిల్లలకు భారతీయ సంస్కృతిని నేర్పిస్తున్న ఆడబిడ్డలందరికీ పేరుపేరునా హృదయపూర్వక వందనాలు తెలిపారు.

**అమెరికా విద్యార్థులకు అండగా ఉంటాం**

అమెరికాలో మన విద్యార్థులకు వస్తున్న ఇబ్బందులను తొలగించడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందని కేటీఆర్ తెలిపారు. లీగల్ సెల్ ఏర్పాటు చేసి మన విద్యార్థులకు అండగా నిలబడతామని స్పష్టం చేశారు. కేసీఆర్ దూతగా మీకు మాట ఇస్తున్నానని చెప్పారు.. విజ్ఞాన ఆధారిత సమాజాలే ఇవాళ ప్రపంచంలో అగ్రగాములుగా ఉన్నాయని తెలిపారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి అంతగా భయపడాల్సిన అవసరం లేదన్నారు. మార్పు అనివార్యం.. ఆ మార్పుకు మనం అలవాటు పడాలి. దాన్ని ఆస్వాదించాలని సూచించారు. అప్పుడే మనం నిలబడగలుగుతామని అన్నారు.

# బహిరంగ చర్చకు సిద్ధమా..?

మొదటిపేజీ తరువాయి

3 ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కంచె చేను మేసినట్లు ప్రభుత్వ ఆస్తులు నాశనం చేశారన్నారు. రూ.1.20 లక్షల కోట్లు ఖర్చుపెట్టినా కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి కూడా నీరు రాలేదన్నారు. కాళేశ్వరం కాస్త కూలేశ్వరం అయిందన్నారు. బీఆర్ ఎస్ నాలుగు ముక్కలాటలో హరీష్ రావును పక్కకు పంపిస్తారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు టిక్కెట్ ఇస్తారనే నమ్మకం కూడా లేదన్నారు. బీఆర్ ఎస్, బీజేపీ పొత్తు అంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై బీఆర్ ఎస్ నాయకులు సమాధానం ఇవ్వాలన్నారు.

**మహిళా నేతలతో రివ్యూ...**

తెలంగాణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు అధ్యక్షతన గాంధీభవన్ లో సోమవారం రివ్యూ జరిగింది. మహిళా నేతలతో పార్టీ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా టీ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సీనియర్ మహిళా కార్యకర్తలకి తప్పకుండా పీసీసీలో చోటు కల్పిస్తామన్నారు. కార్యకర్తల పదవులపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి తగిన అవకాశాలు కల్పిస్తామన్నారు. కష్టపడే వాళ్లకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. క్రమ శిక్షణ చర్యలు తప్పితే ఎంతటి వారికైనా సరే వేటు వేయాక తప్పదన్నారు. రాజకీయాల్లో ఓపిక కచ్చితంగా ఉండాలన్నారు. పీఏసీ కమిటీలో అన్ని కులాల వారికి సముచిత స్థానం లభించిందన్నారు. ఇక హరీష్ రావు, ఈటల రాజేందర్ భేటీప తనకు స్పష్టమైన సమాచారం ఉన్నదన్నారు.

ఇక ఆరు దశాబ్దాల నిరీక్షణకు కాంగ్రెస్ తెర దించిందన్నారు. ఎన్నో ప్రాణత్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు నిర్వీర్యం చేశారన్నారు. అందుకే పునర్నిర్మాణ దిశగా కాంగ్రెస్ అడుగులు వేస్తుందన్నారు. బీఆర్ ఎస్ పదేళ్ల ఆర్థిక విధ్వంసాన్ని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమం బాటలో తెలంగాణ ముందుకు సాగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ల తరహాలో ముందుకు సాగిస్తున్నామన్నారు. సామాజిక న్యాయం కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. శాస్త్రీయంగా కుల గణన ను పూర్తి చేశామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందిస్తామన్నారు. ఒక్క ఏడాదిలోనే 65 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. రాజీవ్ యువ వికాస్ ద్వారా 5 లక్షల యువతకు ఆర్థిక సాయం చేయబోతున్నామన్నారు. రైతుల సంక్షేమం కోసం రూ. 21 వేల కోట్లు రుణమాఫీతో 25 లక్షల రైతులకు ఉపశమనం కలుగుతుందన్నారు. 2.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య దిగుబడితో దేశంలో ప్రథమ స్థానంలో తెలంగాణ నిలిచిందన్నారు.

# రెవెన్యూ వ్యవస్థలో మరో ముందడుగు

- ప్రజల వద్దకే రెవెన్యూ అధికారులు
- నేటి నుంచి 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు
- మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హితవు

**హైదరాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం తమ స్వార్థం కోసం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి వ్యవస్థను ప్రక్షాళన చేసి భూ పరిపాలనను ప్రజల వద్దకే తీసుకువెళ్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులపై సోమవారం మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కోరిన విధంగా రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఏప్రిల్ 14వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు.మొదటి దశలో 17వ తేదీ నుంచి నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసి రెవెన్యూ సదస్సులను నిర్వహించగా, ఆ తర్వాత మే 5వ తేదీ నుంచి 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఇక జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టంలో భాగంగా మిగిలిన అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించబోతున్నామని వెల్లడించారు. అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్తుందన్నారు.ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తుందన్నారు. ఇప్పటి వరకు వచ్చిన 42 వేల దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి 60 శాతం భూ సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. అధికంగా సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని, ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని, దీనికి త్వరలో పరిష్కారం చూపిస్తామని తెలిపారు. భూభారతి చట్టంలో భాగంగా గ్రామ పరిపాలన అధికారులను (జి.పి.ఓ.) అతి త్వరలో నియామక పత్రాలను అందజేసి మండలాల్లో నియమించబోతున్నామని ప్రకటించారు. గ్రామ పాలన అధికారుల 10,954 పోస్టుల భర్తీకి జి.ఓ. విడుదల చేయగా 5వేలకు పైగా దరఖాస్తులు అందాయని, ఇందులో మే 25 తేదీన నిర్వహించిన పరీక్షకు 4,588 మండి అభ్యర్థులు హాజరు కాగా తుది మెరిట్ జాబితాలో 3,550 మండి అభ్యర్థులు ఎంపిక అయ్యారని తెలిపారు. అలాగే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో భూముల రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్లతో పాటు సర్వే మ్యాపు జతపరచాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగిందన్నారు. తరతరాలుగా నక్షా లేని 413 గ్రామాలలో పునఃసర్వే నిర్వహించబోతున్నామన్నారు. ఇప్పటికే 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా టీజీఆర్ఏసీ ( తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్) ద్వారా సర్వే రికార్డులను (మ్యాపులు) డిజిటలైజేషన్ కు శ్రీకారం చుట్టడం జరిగిందని, ఇందుకు సంబంధించి 3 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు.

# నేనెందుకు కలుస్తా

- పెళ్లిళ్లు, చావుల వద్ద తప్పా ఎక్కడా కలవలేదు
- అవినీతి, అక్రమాలపైన చర్యలు తీసుకున్నారా?
- ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయింది
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును తానెందుకు కలుస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాయలంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హరీశ్ ను పెళ్లిళ్లు, చావుల వద్ద కలిసిందే తప్పా వేరే ఎక్కడా కలవలేదని ఆయన స్పష్టంచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ విచారణకు తాను హాజరవుతానని ఈటల వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయిందని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ అవినీతి, అక్రమాలపైన కనీసం చర్యలు తీసుకున్నారా? అని రాజేందర్ ప్రశ్నించారు. గతంలో వేసిన విచారణ కమిషన్ ఇచ్చిన నివేదికలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో 360 మందిని కాంగ్రెస్ బలి తీసుకుందని, కాంగ్రెస్ కు తెలంగాణ ఇచ్చే గుణం ఉంటే ఆనాడే ఇవ్వాల్సిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరిట చేపట్టిన మలిదశ ఉద్యమంలో అనేక మంది యువత బలిదానాలు చేసుకున్నారన్నారు. ఆ త్యాగాలకు నేడు విలువ లేకుండా చేశారని ఈటల విమర్శలు చేశారు. కేసీఆర్ తొ



మ్మిదిన్నరేండ్లు నిరంకుశ పాలన సాగించారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని నిలదీశారు. బీఆర్ఎస్ పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుందని, తెలంగాణ కంటే ఏపీ జీడీపీ, ఆదాయం తక్కువ ఉన్న రాష్ట్రమని.. అయినా అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతోందన్నారు. తెలంగాణ మాత్రం వెలవెలబోతోందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను బీఆర్ఎస్, కాంగ్రెస్ కల్లలు చేసిందని ఫైరయ్యారు.

# మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 224 నందు పి.డి హౌసింగ్ కార్యాలయం
- ప్రారంభించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,జూన్ 02,(ప్రజాక్షేత్రం):** జిల్లాలోని పైలెట్ గ్రామాలలో మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 224 నందు పి.డి హౌసింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టిందని, ఈ పనులను పర్యవేక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం పెద్దపెల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 224 నందు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మొదటి విడత పైలట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా సంబంధిత లబ్ధిదారులను మోటివేట్ చేయాలని అన్నారు.రెండవ విడత క్రింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో నిర్మాణ పనులకు మార్కింగ్ చేయాలని,లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా వారికి ప్రభుత్వం నుంచి త్వరగా బిల్లులు అందే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్,ఏఈ,హౌసింగ్ సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ

- బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదు
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వందసీట్లతోఅధికారంలోకి..
- తెలంగాణకు శాపం కాబోతున్న బనకచర్ల ప్రాజెక్టు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి కృష్ణాలో వాటా వాడుకునే తెలివి లేదు
- సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటాం
- బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్ లో పేర్లు నమోదు
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**హైదరాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**

రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానే బీఆర్ఎస్ పోటీ చేస్తుందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుస్పష్టం చేశారు. ఎవడో పొత్తు పెట్టుకుంటాం అన్నట్లు మాట్లాడుతున్నారు.. ఎవరితో పొత్తుపెట్టుకోమని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని వెల్లడించారు. తెలంగాణ భవన్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ బీజేపీకి తెలంగాణ మీద హక్కు లేదని, 1996లో ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని మోసం చేశారని మండిపడ్డారు. చంద్రబాబుకు బయపడి బీజేపీ తెలంగాణ ఇవ్వేలేదన్నారు. 8 మంది ఎంపీలు గెలిపిస్తే నిధులు కేటాయించడంలో మొండి చేయి చూపిందన్నారు. పోలవరం జాతీయ హోదా ఇవ్వడమే కాక, గోదావరి బనకచర్ల లింకు అక్రమ ప్రాజెక్టుకు నిధులు ఇస్తున్నదన్నారు. బీజేపీ ఏం చేసిందని ప్రశ్నించారు. తెలంగాణకు, మెడికల్ కాలేజీ లేదు, జాతీయ హోదా లేదన్నారు. గోదావరి బనకచర్ల మీద కిషన్ రెడ్డి, బండి సంజయ్ మాట్లాడడు, ఈటల రాజేందర్ మాట్లాడడుఅన్నారు. తెలంగాణకు బనకచర్ల ప్రాజెక్టు శాపం కాబోతున్నదన్నారు. అది నిర్మిస్తే గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కృష్ణాలో మన వాటా వాడుకునే తెలివి లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయితే బనకచర్ల విషయంలో సుప్రీం కోర్టుకు వెళ్తాం, బనకచర్ల ప్రాజెక్టు ఆపుతాం అని స్పష్టం చేశారు. తెలంగాణపై ప్రేమ ఉంటే బనకచర్ల ప్రాజెక్టు ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అందాల పోటీలకు పైసలెక్కడివి?

కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల అమలుకు పైసలు లేవని చెబుతున్నదని, అందాల పోటీలకు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. బడా బడా కాంట్రాక్టర్లకు 12వేల కోట్ల బిల్లులు ఎలా ఇచ్చారని, యంగ్ ఇండియా పేరుతో ఒక స్కూల్‌కు ముందు రూ.80 కోట్లు, తర్వాత రూ.130 కోట్లు, ఇప్పుడు రూ.200 కోట్లు అంటున్నారని, అదో 5, 6 వేల కోట్ల స్కాం అని ఆరోపించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదు, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రేమ లేదా? అని ప్రశ్నించారు. అక్రమ కేసులు పెట్టి సోషల్ మీడియా వారియర్స్‌ను వేధిస్తున్నారని, ఎవరు ఎక్కువ చేస్తున్నారో, వారి పేర్లను రెడ్ బుక్‌లో రాసి పెట్టండని క్యాడర్‌కు సూచించారు. అతిగా వ్యవహరించే అధికారుల తీరును అన్ని గమనిస్తున్నామని, ఎక్కువగా చేసే అధికారులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. సర్పంచ్‌ల నుంచి జడ్పీ చైర్మన్ల దాకా అందరిని ఏదో రకంగా బెదిరిస్తున్నారని, చిన్న కాంట్రాక్టర్లకు 1200 కోట్లు ఇవ్వలేదు, 12000 కోట్ల బడా కాంట్రాక్టర్లకు కట్టబెట్టారని మండిపడ్డారు.'నీ దగ్గరగా ఉండే ఒక ఎంపీ, కార్పొరేషన్ చైర్మన్, ఐఏఎస్ అధికారి మిస్ ఇంగ్లాండ్ పట్ల అనుచితంగా వ్యవహరించారని వార్తలు వచ్చాయి. నీకు చిత్తశుద్ధి ఉంటే వీడియో బయట పెట్టు, వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయి' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. సీఎంను దించే ఆలోచన బీఆర్ఎస్‌కు లేదన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నటికీ తెలంగాణ ద్రోహనని, ఎందుకంటే ఆయన ఎన్నడూ జై తెలంగాణ అనలేదని, ఉద్యమం చేయలేదన్నారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని, చరిత్ర హీనుడిగా మిగలకు, తెలంగాణకు ద్రోహం చేయకన్నారు. కృష్ణా నదిలో నీళ్లు ఆపకుండా గురువుకు దాసోహం అయ్యావని, ఇప్పుడు గోదావరి నీళ్లలోనూ అదే చేస్తున్నావని మండిపడ్డారు. అసెంబ్లీలో చర్చ పెట్టు, ఢిల్లీ పోదాం పదా.. ఢిల్లీలో ధర్నా పెట్టేందుకు తాము సిద్ధమన్నారు. 'నువ్వు పోరాటం చేయకుంటే మేం పోరాటం చేస్తాం.. తెలంగాణ కోసం ఏదైనా చేస్తాం. అధికారం ముఖ్యం కాదు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం'అని వెల్లడించారు. రేవంత్ వచ్చాక రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పడిపోయిందని, ఏ రంగం చూసినా అదే పరిస్థితి అని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రేవంత్‌కు ధైర్యం లేదన్నారు. వస్తే సిద్ధంగా ఉండాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ప్రజలు కూడా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. త్యాగాలకు మారుపేరు కేసీఆర్ అన్నారు. నీ ఏడాది పాలనలో నువ్వు చేసిందేమిటి రేవంత్ రెడ్డి అని నిలదీశారు. ఒక్క ఎకరాకు నీళ్లు ఇచ్చావా, ఒక్క ప్రాజెక్టు కట్టావా, ఒక్క చెక్ డ్యాం నిర్మించావా, ఒక్క చెరువు తవ్వావా అని ప్రశ్నించారు. రేవంత్ అబద్ధాలకు హద్దు పద్దు ఉండటం లేదన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్ర ఆదాయం ఆకాశం వైపు చూస్తే, రేవంత్ పాలనలో నేల వైపు చూస్తున్నదని దుయ్యబట్టారు.

# పదేళ్ల నిర్లక్ష్యాన్ని చక్కదిద్దుతున్నాం

- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ లక్ష్యం
- మహిళలకు క్యూఆర్ కోడ్ తో ఉచిత వైద్య పరీక్షలు
- ఏడాదిలోపే రుణ మాఫీ చేశాం
- 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం
- ప్రపంచంతో పోటీ పడేలా 2047 డాక్యుమెంట్
- సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**

పదేళ్ల నిర్లక్ష్యాన్ని చక్కదిద్దుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని వెల్లడించారు. సోమవారం పరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోవత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ...త్వరలో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు క్యూ ఆర్ కోడ్ తో ఉచిత వైద్య పరీక్షలు అందించేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తుందన్నారు. స్వేచ్ఛ,సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్నిసాధించుకున్నా. గడిచినా పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. డిసెంబర్ 7, 2023న కాంగ్రెస్ బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టామన్నారు.అప్పటికే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైందని, వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయన్నారు. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత తమపై ఉన్నదన్నారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదని, అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే తమ ఆచరణగా ముందుకు వెళుతున్నామన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామన్నారు. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీలకు వీసీలను నియమించామన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్విస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, హెచ్ ఆర్ సీ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. 2047 డాక్యుమెంట్ పేరుతో ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకున్నామన్నారు.

కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నామన్నారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశామన్నారు. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలామహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించామన్నారు.పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదని, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టామన్నారు. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామన్నారు.

ఇక ఇందిరమ్మ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశామన్నారు. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నామన్నారు. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు.రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నామన్నారు. వరి ధాన్యానికి



మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్న ధాన్యం దిగుబడి భారీగా పెరిగిందన్నారు. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి2025 చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. భూ హక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించామన్నారు. అంతర్జాతీయ పెట్టుబడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాలలో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నామన్నారు. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్ లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించామన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నామని, ఇందుకోసం 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. కుల గణన, ఎస్సీ వర్గీకరణ సంపూర్ణంగా పూర్తి చేశామన్నారు.

ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నామని. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు.రూ.22,500 కోట్లతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. నిజమైన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నామన్నారు. మరోవైపు 2047 నాటికి భారత దేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుందని, దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీ తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించామన్నారు. ప్రపంచ సుందరీ పోటీలు నిర్వహించి ప్రపంచ ఆకర్షణను ఆకట్టుకున్నామన్నారు.

**9 మందికి కోటి రూపాయల నగదు...**

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో ప్రజాపోరాటానికి స్ఫూర్తిని అందించిన 9 మంది ప్రముఖులకు సీఎం కోటి రూపాయలు నగదు బహుమతిని ప్రకటించారు. వీరిలో 8 మంది సోమవారం చెక్కులు అందుకున్నారు. గద్దర్, గూడ అంజయ్య, అందేశ్రీ, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ,జయరాజు, పాశం యాదగిరి, నలిమెల్ల భాస్కర్ లకు చెక్ లు అందించారు.

## నాగిరెడ్డిగూడెం గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా:ఎమ్మెల్యే రోషన్ కుమార్.

ఏలూరు జిల్లా,జూన్ 02 (ప్రత్యక్షేత్రం):నాటు సారా తయారీ కట్టడి చేసుకోగలిగితే రాష్ట్రంలో ఒక ఆదర్శవంతమైన గిరిజన గ్రామంగా అన్ని రంగంలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నాటు సారా తయారీ వలన ఆరోగ్యం క్షీణిస్తున్నదని అంతేకాకుండా కుటుంబం పతనమవుతుందని రోషన్ కుమార్ పేర్కొన్నారు నవోదయం 2.0 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు నాటు సారా తయారీ మానేస్తే వారి పైన ఉన్న కేసులు కొట్టివేయడం జరుగుతుంది అని తెలియజేసారు.వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడంపై మరియు ప్రభుత్వం దృష్టి సాధించిందని రోషన్ కుమార్ పేర్కొన్నారు.చివరగా నవోదయం 2.0 ప్రతిజ్ఞా చేయించారు.మహిళాలు చాలా మంది వారి గోడు శాసన సభ్యులకు చెప్పుకొన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు,కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అర్థిక సహాయం అందజేత

**వలిగొండ,జూన్ 02(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని వెలివేర్తి గ్రామానికి చెందిన చెవ్వ మల్లయ్య ముదిరాజ్ అనారోగ్యంతో చాలా రోజుల నుండి బాధపడుతూ మృతి చెందారు.వారికి సొంత ఇల్లు కూడా లేదు చాలా నిరుపేద కుటుంబం,యొక్క కుటుంబ సభ్యులకి,(AJR ఫౌండేషన్) ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలివేర్తి గ్రామ యువత,ప్రముఖులు, ఏ జే ఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొండాపూర్,జూన్ 02 (ప్రజాక్షేత్రం):**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా సోమవారం కొండాపూర్ మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయలలో తెలంగాణ తల్లి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించి రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.మండల తాసిల్దార్ కార్యాలయంలో అశోక్, పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై భరత్ కుమార్ రెడ్డి, మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లేశం ఆర్.ఐ లు రాజు,రాంచందర్ రెవెన్యూ సిబ్బంది గ్రామాలలో మాజీ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వార్డ్ మెంబర్లు తదితరులు జాతీయ జెండాను ఎగరవేశారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

**మహబూబాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం, రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని అన్నారు. ప్రశాంత వాతావరణం, శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని, దానికనుగుణంగా అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు, కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు. అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది అధికారులకు ఎస్పీ చేతుల మీదుగా పోలీస్ పతకాలు అందచేశారు.

# ఆర్.టి.ఐ హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ గా పక్కి రమేష్ ఎన్నిక

**విశాఖపట్నం,జూన్ 02(ప్రజాక్షేత్రం):**డాబాగార్డెన్స్ ' వి జె ఎఫ్ ' ప్రెస్ క్లబ్ లో ' ఆర్ టి ఐ హ్యూమన్ రైట్స్ ' స్టేట్ కమిటీలో ఎంపిక అయిన వారికి గౌరవ ప్రధమంగా ఐడి కార్డ్స్ మరియు వారి అపాయింట్మెంట్ లెటర్ సౌత్ చైర్మన్ ఆల్ఫా క్రిష్ణ చేతుల మీదగా ఇవ్వడం జరిగింది.ఈ సంస్థ ఫౌండర్ కామేష్ ఘూడి ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 'ఆర్ టి ఐ హ్యూమన్ రైట్స్ 'సౌత్ ఇండియా సంబంచిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.సౌత్ చైర్మన్ ఆల్ఫా క్రిష్ణ సభ్యులకు నియామక పత్రాలు ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ హక్కులు లేని మనిషి బానిసతో సమానం.ఎందుకంటే మనిషి స్వతంత్రంగా జీవించి, తన మనుగడ కాపాడుకోవడానికి హక్కులు సహకరిస్తాయి. ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఎలాంటి వివక్ష లేకుండా సమాన హక్కులతో జీవించాలని ఐక్యరాజ్యసమితి లక్ష్యంగా పెట్టుకుంది.భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించేందుకు కొన్ని హక్కులు ఉంటాయి. కానీ అనేక సందర్భాల్లో ఆ హక్కులను ఎవరూ గౌరవించడం లేదు. సాటి మనిషిని మనిషిగా కూడా చూడటం లేదు. కొన్ని సందర్భాల్లో సమాజం కూడా ఈ హక్కులను హరిస్తోంది. పరువుహత్య, జాతి వివక్ష హత్య, అత్యాచార ఘటనలు,ఇలా అనేకరకాల వార్తలు రోజూ మనం చూస్తునే ఉన్నారు. కొంతమంది ఇంకా జాతి, భాష, కులమతాల జాఢ్యాన్ని పట్టుకుని వేలాడుతున్నారు. వీటి కారణంగానే మానవ విలువలు అడుగంటిపోతున్నాయి. కొంతమంది సంఘసంస్కర్తల కృషి ఫలితంగా మానవ హక్కులు ఉద్భవించాయి.' ఆర్ టి ఐ హ్యూమన్ రైట్స్ ప్రధాన ఉద్దేశం ప్రతి ఒక్కరూ ఏ విధమైన వివక్ష లేకుండా ప్రశాంతంగా జీవించాలి. జాతి, మత,రాజకీయ,వ్యక్తిగత కారణాలతో ప్రజలు ఇబ్బందులకు గురి కారాదని ఆల్ఫా కృష్ణ తెలిపారు. ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ స్టేట్ మీడియా ప్రెసిడెంట్ పక్కి రమేష్ మాట్లాడుతూ ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి, ఇబ్బందులకు గురి చేసినపుడు బాధితులు ప్రత్యేక కోర్టులు,ఆర్ టి ఐ హ్యూమన్ రైట్స్ ని ఆశ్రయించవచ్చు. రాజ్యాంగంలోని నియమ నిబంధనలు మానవ హక్కుల పరిరక్షణకు దోహధపడతాయని కొనియాడారు.



# తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలిపేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ రూపకల్పన

**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శారద,జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష,ఎమ్మెల్యేలు**

**పెద్దపల్లి,జూన్ 02,(ప్రజాక్షేత్రం):**

తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలిపేలా తెలంగాణ రైజింగ్2047 పాలసీ రూపకల్పన చేసి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోమవారం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, జాతీయ పతాకావిష్కరణ చేసారు.అనంతరం ముఖ్య అతిథి నేరెళ్ల శారద మాట్లాడారు.ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 139 కోట్ల 40 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. నాటి నాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుంది, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 17 వేల 856 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడి పై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సిడీ సోమ్ము జమ చేశామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ పేర్కొన్నారు.గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుంది మన జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 74 కోట్ల 23 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,187 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని , 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు. యాసంగి సీజన్ నుంచి పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి పెద్దపల్లి జిల్లాలో 1,21,698 మంది రైతుల ఖాతాలో 88 కోట్ల 86 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని మహిళా కమీషన్ చైర్ పర్సన్ అన్నారు. మార్చ్ ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన 3556 ఎకరాలకు పదివేల చొప్పున పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో 50 వేల 108 మంది రైతుల వద్ద నుండి రూ.812 కోట్ల విలువ గల 3 లక్షల 51 వేల 616 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 2923 ఎకరాలలో సాగు చేస్తున్న 1104 మంది రైతులకు కోటి 85 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు. రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో గత సంవత్సరం 58 కోట్ల 43 లక్షలు, పెద్దపల్లి పట్టణంలో 10 కోట్ల విలువ గల అభివృద్ధి పనులను పూర్తి చేశామని అన్నారు. చందంపల్లి రాంపల్లి వద్ద నిర్మించిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి 163 కొత్త వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తెచ్చామని,జిల్లాలో 24 వేల 285 మంది రోగులకు 57 కోట్ల 84 లక్షల రూపాయల విలువ గల క్షత్రియ చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించాం. పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రిలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ క్లిష్టమైన సర్జరీ లను విజయవంతంగా నిర్వహిస్తున్నాం. నూతనంగా డిస్ట్రిక్ట్ కేంద్రం ఏర్పాటు చేసి 31 మంది




పసిపిల్లలకు గుండె శాస్త్ర చికిత్సలను ఉచితంగా పూర్తి చేశామని, నూతనంగా సైకాలజిస్ట్ డెంటల్ ఆడియో లాజిస్టిక్ కంటి చత్రపతి సంబంధించిన విభాగాలను ప్రారంభించి మెరుగైన సేవలు అందిస్తున్నామని, 2డి ఏకో సేవలు ప్రారంభించామని, 20 పడక లతో నవజాత శిశువుల కోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసినట్లు మహిళా కమిషన్ చైర్ పర్సన్ తెలిపారు. భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 15 కోట్ల 81 లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఏఐ టూల్స్ , ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ద్వారా విద్యార్థులకు బోధించుటకు జిల్లాలోని 2724 మంది ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని, వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులు నిర్వహించి 3500 పైగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేశామని తెలిపారు.

అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం సమీకృత రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ క్రింద ప్రస్తుతం సంవత్సరం జిల్లాలోని 3,549 మంది ఎస్సీ విద్యార్థులకు 3 కోట్ల 6 లక్షల రూపాయలు, 310 మంది ఎస్టీ విద్యార్థులకు 85 లక్షలు, 21,882 మంది బీసీ, ఈబీసీ విద్యార్థులకు 31 కోట్ల 98 లక్షలకు పైగా నిధులను విడుదల చేశామని అన్నారు.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి యూనిట్లు పంపిణీ చేసేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టామని అన్నారు. గత ఏడాది 611 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 41 కోట్ల పెట్టుబడితో 53 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 3 కోట్ల రూపాయల సబ్సిడీతో 51 యూనిట్ లను మంజూరు చేశామని, టీ ప్రైడ్, టీ ఐడియా క్రింద 84 సేవా రంగ, తయారీ రంగ పరిశ్రమలకు 7 కోట్ల 68 లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందని అన్నారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ జిల్లాలో రైతులకు వరి వంగడాలను (విత్తనాలను) పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మహిళ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కటారి రేవతి రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు,అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు,డీసీపీ కరుణాకర్, ఏసిపి కృష్ణ,ఆర్డిఓ బి.గంగయ్య, కలెక్టరేట్ ఏఓ. శ్రీనివాస్,జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి హామీ**

**నిజామాబాద్,జూన్:02(ప్రజాక్షేత్రం):**ఆలూర్ మండల కేంద్రాన్ని సోమవారం సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజ రెడ్డి ని కాంగ్రెస్ నాయకులు,గ్రామ యువకులు ఘనంగా సత్కరించారు.గత కొన్ని సంవత్సరాల నుండి మా ఊరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రస్తుతం గత కొన్ని రోజులుగా బుక్స్ లేక సరిగ్గా సదుపాయాలు లేక గ్రంథాలయం తెరవలేని పరిస్థితిలో ఉంది కావున ఈ గ్రంథాలయాన్ని పునరుద్ధరించాలని ప్రజలు కోరగా,చైర్మన్ స్పందిస్తూ "త్వరలోనే ఆలూర్ లో నూతన గ్రంథాలయ ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాను అని. అలాగే సుమారు 40 లక్షల రూపాయలతో నూతన భవనం నిర్మాణానికి నిధుల మంజూరు కోసం కృషి చేస్తాను,"అని హామీ ఇచ్చారు.అదేవిధంగా,కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ నియామక ప్రక్రియలు చేపడుతున్న తరుణంలో నిరుద్యోగులు, యువత గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలని చైర్మన్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, నిజాంసాగర్ లిఫ్ట్ మాజీ చైర్మన్ యల్లా సాయిరెడ్డి,కళ్లెం మోహన్ రెడ్డి,దుమ్మాజీ శ్రీనివాస్,కుమ్మరి మల్లేష్,మా ఊరి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గాండ్ల రామచందర్,భాస్కర్,సంజీవ్,గంధం చిరంజీవి,యోగేష్ గౌడ్,శ్రీకాంత్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

**జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్ రమేష్ బాబు**

**నర్సింహులపేట, జూన్ 02(ప్రజాక్షేత్రం):**



తెలంగాణరాష్ట్రఅవతరణదినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా, నర్సింహుల పేట మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామాలలో కూడా జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్ బాబు జాతీయ జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి మండల టాపర్ జునైరా మహావీష్ కు సైకిల్ బహుమతిగా అందించి సత్కరించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు, శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి

- **చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన విద్యార్థి జునైరా మహావిష్**
- **పదవ తరగతి ఫలితాల్లో 544 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని**

**నారాయణపురం,జూన్ 02 (ప్రజాక్షేత్రం):** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న జునైరా మహావిష్ ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 544 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించింది. మండల టాపర్ గా నిలిచిన జునైరా మహావిష్ ను యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సత్కరించి సైకిల్ ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయినా కూడా కష్టపడి చదువుకొని మండల టాపర్ గా నిలిచి అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా విద్యార్థినికి అండగా ఉంటానని తెలిపారు. మండల కేంద్రానికి చెందిన జునైరా మహావిష్ తండ్రి ఖాజా అమానొద్దీన్ వృత్తిరీత్యా చిన్న కిరాణా షాపు నడుపు కుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అమానోద్దిన్ కు నలుగురు కుమార్తెలు.పెద్ద కూతురైన జునేరా మహావిష్ తల్లి మరణించడంతో తనకంటే చిన్నవారైన ముగ్గురు చెల్లెళ్ళకు తల్లిలేని లోటును తీర్చుకుంటూ,కష్టపడి చదువుకొని పదవ తరగతిలో 600/544 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది. మండల టాపర్ గా నిలిచి కలెక్టర్ చేతుల మీదుగా సైకిల్ ని బహుమతి గా అందుకున్న విద్యార్థిని గ్రామస్తులు,కుటుంబ సభ్యులు అభినందించారు.

# మండలంలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**వలిగొండ,జూన్ 02(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడిగిడుతున్న సందర్భంగా గౌరవ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం రోజున జాతీయ జెండాను మరియు టిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది.సుదీర్ఘకాలం 14 సంవత్సరాల పోరాటం తర్వాత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన తెలంగాణకు రెండుసార్ల ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనంచేసిన గొప్ప నాయకులు కేసీఆర్ మరి ఈసందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి,మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ అఫ్రోజ్,మండల నాయకులు ఐటిపాముల సత్యానారాయణ,కళ్లెం మారయ్య, పల్సంరాజు,పబ్బు స్వామి,ఓరుగంటి స్వామి, కొమురెల్లి సంజీవరెడ్డి,ఐటిపాముల ప్రభాకర్,కల్కూరి రాములు, మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు,



# క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులను వాడాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**

**మహబూబ్ బాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):** క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులను వాడినట్లయితే పూర్తిగా క్షయ వ్యాధి నయమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణం లోని స్థానిక సబ్ జైలు లో నిర్వహించిన ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి డాక్టర్ రవి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్క పౌరుడు స్వచ్ఛంద సంస్థలు, అధికారులు పాటు పడాలని పేర్కొన్నారు. క్షయ లక్షణాలైనా ఆకలి మందగించడం బరువు తగ్గడం సాయంత్రం పూట జ్వరం రావడం చాతిలో నొప్పి రావడం లాంటి లక్షణాలు ఉన్నవారు స్థానిక ఆరోగ్య కేంద్రంలో తేమడ పరీక్ష చేయించుకుని క్షయ వ్యాధి ఉందా లేదా అని నిర్ధారణ చేసుకొని ఒకవేళ క్షయ వ్యాధి ఉన్నట్లయితే ఆరు నెలల పాటు పూర్తిగా మందులను వాడినట్లయితే ఆ వ్యాధి గ్రస్తుడు పూర్తిగా కోలుకుంటారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా నిశ్చయ పోషణ యోజన కింద క్షయ వ్యాధి గ్రస్తునిగా గుర్తించి నట్లయితే వారికి నెలకు 1000 రూపాయల చొప్పున పోషణ




నిమిత్తము అందిస్తున్నామని, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తో న్యూట్రిషన్ కిట్ లను కూడా అందిస్తున్నామని, మందులు కూడా పూర్తిగా ఉచితమని వ్యాధిగ్రస్తులకు వారి ఇంటి వద్దనే మందులను అందజేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ కుమార్ మాట్లాడుతూ టీబీ వ్యాధిని ఎలిమినేట్ చేయటంలో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు ఇన్చార్జి సూపరెంటెంట్ బిక్షపతి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మౌనిక, డాక్టర్ నర్మదా, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, టీవీ ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డఫోడిల్స్ పాఠశాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**నర్సంపేట జూన్ 02(ప్రజాక్షేత్రం):** అమరుల త్యాగాలను స్మరించుకుందాం అని డఫోడిల్స్ సి.బి.యస్.ఈ పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు. సోమవారం నర్సంపేట లోని డఫోడిల్స్ సి.బి.యస్.ఈ పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను స్మరించుకుంటు పాఠశాలలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో చెట్లను నాటి తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.షఈసందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ... తెలంగాణా అమరవీరుల త్యాగ పలితంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైందని, ఎంతో మంది తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా తెలంగాణా రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసారని



కోట్లాది ప్రజల ఆకాంక్ష లక్షలాది ఉద్యమకారుల పోరాటం.. వందలాది అమరుల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర అని విద్యార్థులకు అవగాహనా కల్పించారు. అనంతరం ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్, డీన్ ఇందుమతి, ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా, హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల, ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన టౌన్ అధ్యక్షులు

**ఆత్మకూర్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**

వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఆత్మకూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ జెండాను పార్టీ టౌన్ అధ్యక్షులు జానకి రాములు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎం గాయత్రి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ సహకారంతో సాధించుకున్న స్వరాష్టమే తెలంగాణ రాష్ట్రమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బంగారు శ్రీనివాసులు కోటేష్ పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మండల రామకృష్ణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చెన్నయ్య మొట్లంపల్లి గోవిందు భగవాన్ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య మెడికల్ కళాశాల అంటే ఒక వ్యాపారమా?

- **తక్షణమే మెడికల్ కళాశాల పనులు కొనసాగించాలి.**
- **మెడికల్ కళాశాల పై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వీడలి**
- **విద్యార్థి సంఘాలు డిమాండ్.**

**ఆదోని జూన్ 02(ప్రజాక్షేత్రం):**

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్ఓ రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ పిడిఎస్ఓ డివిజన్ సెక్రటరీ శివ డిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దానాపురం ఉదయ్ పిఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు రాజు ఎస్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి శివ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఆదోని మెడికల్ కళాశాల అర్ధాంతరంగా పనులు నిలిపేసి ఈ కూటమి ప్రభుత్వం 66 సంవత్సరాల కు లీజుకి ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య ప్రజలకు సరైన వైద్యం అందుతుందనే ఉద్దేశంతో గత వైఎస్ఆర్సిపి హాయంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాల లో ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఈ కూటమి ప్రభుత్వం విద్యార్థుల కడుపులు కొడుతూ ప్రైవేట్ పరం చేస్తూ పద్ధతిలో కొనసాగిస్తామని నిర్ణయం తీసుకుంటున్నటువంటి పరిస్థితి ఏర్పడింది.. ఇప్పటికైనా ప్రజలను విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ అధీనంలోనే వైద్య మెడికల్ కళాశాలను కొనసాగించాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం.






## "అరకు కాఫీ షాప్ ను ప్రారంభించిన పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్.."

**చిత్తూరు జూన్ 02(ప్రజాక్షేత్రం):** చిత్తూరు కలెక్టర్ కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అరకు కాఫీ బార్ వద్దకు చేరుకున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ప్రారంభించారు. అనంతరం యాదమరి మండల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం యాదమరి మండలం, బండివాళ్ళవూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కృష్ణమూర్తి నూతనంగా ఏర్పాటు చేసిన అరకు కాఫీ బార్ ను ఎమ్మెల్యే మురళీమోహన్ ప్రారంభించారు. అనంతరం అరకు కాఫీ బార్ యజమాని కృష్ణ మూర్తి కి శుభాకాంక్షలు తెలియజేసారు. అరకు కాఫీ బార్ మంచి సఫలత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సరదాగా కాఫీ బార్ లో కాఫీ తయారు చేసి వినియోదారులకు అందించిన ఎమ్మెల్యే, నియోజకవర్గ నాయకులతో కలిసి కాఫీ రుచిన ఆస్వాదిస్తూ సరదాగా గడిపారు.





## జూన్ 4న జరగనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



- **పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్**
- **మాజీ జడ్పీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా**
- **వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులు "వెన్నుపోటు దినం" విజయవంతం చేయండి**
- **కన్వీనర్ పాలేరు రామచంద్రా రెడ్డి**

**బంగారుపాళ్యం జూన్ 02(ప్రజాక్షేత్రం):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మోసాలను ఎండగడుతూ చంద్రబాబు చేసిన దౌర్జన్య కాండను, పేద ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసి మోసపూరిత హామీలతో మోసగించిన చంద్రబాబు పాలనపై నిరసనగా చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సారధ్యంలో పూతలపట్టు నియోజకవర్గంలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం జరపాలని నిర్ణయించడమైనది. జూన్ 4 వ తేది ఉదయం 10 గంటలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూతలపట్టు నియోజకవర్గ ఇంచార్జి మాజి శాసన సభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ అధ్వర్యంలో బంగారుపాళ్యం జూనియర్ కళాశాల దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తహశీల్దార్ కార్యాలయము వరకు ర్యాలి నిర్వహించి తహశీల్దార్ వారికి నిరసన తెలియచేసి వారికి వినతిపత్రము ఇవ్వబడును. పూతలపట్టు నియోజకవర్గంలోని పూతలపట్టు, యాదమూరి, బంగారుపాళ్యం, తవణంపల్లి, ఐరాల, మండలాల మండల పార్టీ అధ్యక్షులు , ఎంపీపీలు, జడ్పిటిసిలు, వివిధ హోదాలలో గల అనుబంధ విభాగాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.




## జేఈఈ అడ్వాన్స్డ్ లో జాతీయ స్థాయిలో సత్తా చాటిన జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన విద్యార్థి మహేష్

**జోగులాంబ గద్వాల జిల్లా, జూన్ 02(ప్రజాక్షేత్రం):**

2025-–2026 విద్యా సంవత్సరానికి సంబంధించి దేశంలోని 23 ఐఐటీ ల్లో ప్రవేశాలకు జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలు సోమవారం విడుదల అయ్యాయి.మే 18 వ తేదిన జరిగిన ఈ పరీక్షను 1,80,422 మంది రాయగా 54,378 మంది అర్హత సాధించారు.

ఈ ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా,ఎర్రవల్లి మండల పరిధిలోని వేముల గ్రామానికి చెందిన విద్యార్థి మహేష్ జాతీయ స్థాయిలో సత్తా చాటి ఆల్ ఇండియా ర్యాంక్ 1,848 సాధించాడు. పోటీ పరీక్షల్లో మన సత్తా చాటి ర్యాంకులను జాతీయ స్థాయిలో సాధించడం సాధారణ విషయం కాదు.అందుకు ఎంతో పట్టుదల,శ్రద్ధ,అంతకు మించిన ప్రణాళిక కూడా ఉండాలి.అప్పడే ర్యాంక్ సాధించగలం.ఇటువంటి ఒక ప్రయాణమే విద్యార్థి మహేష్ ది.

**విద్యార్థి మహేష్ కుటుంబ నేపథ్యం**

వేముల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహేష్ తల్లితండ్రులు బాబు,పద్మ.వీరు కూలీ పనులు చేసుకుంటూ ఎంతో కష్టపడి కుమారుడిని చదివించారు.జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించడంతో గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

**చదువు**

మహేష్ 4 వ తరగతి వరకు వేముల గ్రామంలో చదివి ప్రభుత్వ సీటు సాధించి,హైదరబాద్ లోని



ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివాడు. అనంతరం మహబూబ్ నగర్ లోని ప్రతిభ జూనియర్ కళాశాలలో తన ఇంటర్ విద్యను పూర్తి చేశాడు.ఇంటర్ లో జేఈఈ మెయిన్స్ లో 70 శాతం మార్కులు సాధించి,పట్టు వదలకుండా 2025-26 విద్యా సంవత్సరంలో జేఈఈ అడ్వాన్స్డ్ లో జాతీయ స్థాయిలో 90.8 శాతం తో 1,848 ఆల్ ఇండియా ర్యాంక్ సాధించాడు. భవిష్యత్ లో ఇంకా మంచి చదువులు చదివి తల్లి తండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకొస్తానని మహేష్ తెలిపారు.

జేఈఈ అడ్వాన్స్డ్ రోల్ నెంబర్:256135146
మొబైల్ నెంబర్: 9502003132, 9133077653

## తండ్రి కారు కోనివ్వలేదని కొడుకు ఆత్మహత్య



**హైదరాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):** తండ్రి బీఎమ్‌డబ్ల్యూ కారు కొనడానికి నిరాకరించడంతో నిరాశ చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన జగదేవ్ పూర్ లోని చట్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. శనివారం 21 ఏళ్ల యువకుడు తన తండ్రి తనకు బీఎమ్‌డబ్ల్యూ కారు కొనలేదని ఆరోపిస్తూ తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడు. పదవ తరగతి పూర్తి చేసిన తర్వాత చదువు ఆపేసిన బొమ్మ జానీ అనే యువకుడు అప్పటి నుంచి ఖాళీగా కూర్చున్నాడని, అతని తండ్రి కనకయ్య తన ఎకరం వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడని జగదేవ్ పూర్ సబ్‌ఇన్స్ పెక్టర్ బి చంద్రమోహన్ తెలిపారు. ఇటీవల జానీ తన తండ్రిపై బీఎమ్‌డబ్ల్యూ కారు కొనమని ఒత్తిడి చేయడం ప్రారంభించాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కారు కొనడం సాధ్యంకాదని ఒప్పించినప్పటికీ, జానీ వెనక్కి తగ్గలేదు. తన తండ్రిపై ఒత్తిడి తెస్తూనే ఉన్నాడు. తన హింసను భరించలేక, కనకయ్య తన కొడుకుకు బీఎమ్‌డబ్ల్యూ కారుకు బదులుగా మారుతి డిజైర్ కారు కొంటానని వాగ్దానం చేశాడు. మాట వినని జానీ కొత్త ఇల్లు కట్టుకుని రిచ్ లైఫ్ గడపాలని కనకయ్యపై అదనపు ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించాడు. కనకయ్య తన కొడుకు ప్రతిపాదనను అంగీకరించకపోవడంతో, జానీ వ్యవసాయ భూమికి వెళ్లి పురుగుమందు తాగి ఇంటికి తిరిగి వచ్చాడు. కొన్ని నిమిషాల తర్వాత, అతను స్పృహ కోల్పోయాడు. కుటుంబ సభ్యులు అతన్ని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం చికిత్స పొందుతూ మరణించాడు. ఎటువంటి సూసైడ్ నోట్ దొరకలేదని పోలీసులు తెలిపారు.

## నిజాంసాగర్ బ్యాక్ వాటర్‌లో ముగ్గురు యువకుల గల్లంతు

**నిజాంసాగర్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**

కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ బ్యాక్ వాటర్‌లో మునిగి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. నిజాంసాగర్ మండలంలోని పిప్పిరియల్ తాండ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బాధితులను ఎల్లారెడ్డి, లింగారెడ్డిపేట, సోమర్ పేట గ్రామాలకు చెందిన మధుకర్ గౌడ్, నవీన్, హర్షగా గుర్తించారు. మొత్తం 9 మంది యువకులు సోమవారం నిజాం సాగర్ ప్రాజెక్టు సమీపంలో క్రికెట్ ఆడటానికి వెళ్లారు. ఆ తర్వాత బ్యాక్ వాటర్‌లో స్నానం చేసేందుకు దిగారు. ఈత వచ్చిన ఆరుగురు బయట పడగా..ముగ్గురు మాత్రం గల్లంతయ్యారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినా.. ఇప్పటి వరకు వారి ఆచూకీ లభ్యం కాలేదు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్,
- అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు



**మహబూబాబాద్, ప్రతినిధి జూన్ 02(ప్రజాక్షేత్రం):**మహబూబాబాద్ కలెక్టరేట్ ఆవరణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్ చేతులమీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ పంపిణీ చేశారు. అంతకుముందు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యమురళీ నాయక్ , అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.వీర బ్రహ్మచారి, డీఎఫ్ఓ విశాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాటకు బానిసై దొంగగా మారిన డిగ్రీ విద్యార్థి.




**సుల్తానాబాద్,జూన్ 02(ప్రజాక్షేత్రం):**పేకాటకు బానిసైన డిగ్రీ విద్యార్థి అప్పుల పాలై, దొంగగా మారి జైలు పాలయ్యాడు.తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను అల్లారుముద్దుగా పెంచి, ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని చదివిస్తుంటే, పలు చెడు వ్యసనాలకు బానిసై దొంగలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని నీరుకుల్ల గ్రామ రహదారిలో మామిడి పండ్లు అమ్ముతున్న మహిళ మెడలోని పుస్తెలతాడును డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థి దొంగలించి పోలీసులకు అడ్డంగా దొరికి ,జైలు పాలయ్యాడని ఎస్సై తెలిపారు.ఈనెల 28న గట్టేపల్లి శివారులోని ఓ మామిడితోట వద్ద రామినేని రమ్య అనే మహిళ మామిడి పండ్లు విక్రయిస్తుండగా ,అటుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన కాల్వ రాజు(21) అనే వ్యక్తి ఒంటరిగా మామిడి పండ్లు విక్రయిస్తున్న రమ్యను గమనించి, పండ్లను కొనుగోలు చేస్తున్నట్టుగా వ్యవహరించి,మామిడి పండ్లు తూకం వేస్తున్న రమ్య మెడలో ఉన్న రెండు తులాల పుస్తెల తాడును అపహరించి,అక్కడి నుంచి తన ద్విచక్ర వాహనంపై పారిపోయాడు. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న రాజు, పేకాటకు బానిసై అప్పులపాలై, వాటిని తీర్చే మార్గం లేక, దొంగతనాలకు పాల్పడుతున్నానని, గతంలో పెద్దపల్లిలో సైతం ఓ మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారు చైన్ ను దొంగలించిన అనుభవంతో, చివరికి సుల్తానాబాద్ లో ఈ నేరానికి పాల్పడ్డానని పోలీసులకు తెలిపాడు. రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తానాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సుల్తానాబాద్ ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు,అత్యాధునిక టెక్నాలజీ సహాయంతో దొంగను గమనించారు. ఆదివారం సాయంత్రం కోమండ్లపల్లి శివారులో సుల్తానాబాద్ పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కాల్వ రాజు పోలీసులను గమనించి అనుమానాస్పదంగా వ్యవహరించడంతో అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. దొంగలించిన పుస్తెలతాడును కరీంనగర్ లో విక్రయించేందుకు వెళుతున్నట్లుగా పోలీసుల విచారణలో పేర్కొన్నాడు. అదుపులోకి తీసుకున్న రాజును పోలీసులు రిమాండ్ కు తరలించారు.దొంగను చాకచక్యంగా గమనించి, పట్టుకున్న సుల్తానాబాద్ హెడ్ కానిస్టేబుల్ మహేందర్, కానిస్టేబుల్ లు రమేష్,రాజ్ కుమార్,అరుణ్,వేణు,కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ కానిస్టేబుల్ సదానందం,పొత్కపల్లి ఎఎస్సై రత్నాకర్,హెడ్ కానిస్టేబుల్ కిషన్ లను సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ అభినందించారు.



# ఎమ్మార్పీఎస్ చౌటకుర్ మండల కన్వీనర్ గా ఎర్రోళ్ల రమేష్ మాదిగ

**చౌటకూర్ జూన్ 02(ప్రజాక్షేత్రం):**

చౌటకూర్ మండల కన్వీనర్ గా రమేష్ మాదిగను, మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి మరియు ఎంఎస్పి మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా గౌరవ అధ్యక్షులు గందగల్ల వీరయ్య మాదిగ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ చౌటాకుర్ మండలం ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు పూర్తిచేయాలని జులై ఏడున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంధ గల వీరయ్య మాదిగ, ఎం ఎస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు ఇమ్మయ్య మాదిగ, సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అలుగు వర్షిని ని వెంటనే సస్పెండ్ చేయాలి

**ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ**



**శంకర్ పల్లి జూన్ 02(ప్రజాక్షేత్రం):**
సోమవారం ఒక సమావేశంలో ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ సామాజిక సంక్షేమం గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ వారిని వెంటనే సస్పెండ్ చేయాలి. ఆమె గురుకులంలో చదివే పిల్లలు ఏమైనా పాశ్ పిల్లల చప్పట్లు కొట్టగానే వాళ్ళ టేబుల్ పైకి భోజనం వస్తుందా? " వారి పనులు వాళ్ళు చేసుకోవాలి అని వ్యాఖ్యానించారు మరి మీరు ఎందుకు? మీ వ్యవస్థ ఎందుకు? తల్లి లాంటి స్థానంలో ఉండి పిల్లల క్షేమాన్ని చూడాల్సింది పోయి హవ హేళన చేస్తూ మాట్లాడటువంటి మాటలను తీవ్రంగా ఖండిస్తూ పిల్లలకు వారి తల్లి దండ్రులకు వెంటనే క్షమాపణ చెప్పి, ఆ స్థానం నుండి తప్పుకోవాలని ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా తరపున నాని భాను ప్రసాద్ డిమాండ్ చేశారు. ఎవరు ఏమి వాళ్ళ ఇంట్లో నుండి జీతాలు ఇవ్వట్లేదని తల్లిదండ్రులు కాయ కష్టాన్ని చేసి పన్నులు కడితే గాని ప్రభుత్వాలు నడవని పరిస్థితి అంటే గురుకులాలు మావి అందులో పనిచేసే మీ అందరికీ జీతాలు మావి అట్లాంటి మమ్మల్ని అవహేళన చేస్తూ మాట్లాడిన వర్షిని గారిని వెంటనే ఆ పదవి నుండి తప్పించాలని లేని పక్షాన రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం

- అమరవీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం
- అమరవీరుల త్యాగాలు మరువలేనివి
- పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్వి జయరమణ రావు



**పెద్దపల్లి,జూన్ 02(ప్రజాక్షేత్రం):** నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రమని పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలోని అమర వీరుల స్థూపం వద్ద అమరవీరులకు ఎమ్మెల్యే నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మొదటగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఎంతో మంది ప్రాణత్యాగం చేయడం జరిగిందని అమరవీరులకు ఈరోజు నివాళులు అర్పించడం ఎంతో అవసరమని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ఏర్పాటు చేసిన పోస్టర్ ను పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించి నాయకులు, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని అనంతరం మెప్మా ఎస్.ఎస్.హెచ్ సంఘం మహిళలకు 2 కోట్ల 69 లక్షల చెక్కును అందజేశారు.అనంతరం పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,వెంకటేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్, అన్నయ్య గౌడ్,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు,నూగిళ్ల మల్లయ్య, భూతాగడ్డ సంపత్,సాయద్ మాసర్త్,సందవేణి రాజేందర్, బండారు రామూర్తి, కడర్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, బొంకురి అవినాష్, జెగదీష్, శ్రీమ్మన్, సుభాష్, నాదెం, బొడ్డుపల్లి శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఓబీలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ

- టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి
- కామారెడ్డిలో అంబరాన్నంటిన తెలంగాణ అవిర్భావ వేడుకలు



కామారెడ్డి,జూన్ 02 (ప్రజాక్షేత్రం):సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో తెలంగాణ దేశానికి రోల్ మోడల్గా నిలిచిందని తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కమిషన్ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.ముందుగా హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద గల అమరవీరుల స్థూపం వద్ద ఆయన నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్లో జెండా ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అన్ని రంగాల్లో ప్రగతి కామారెడ్డి జిల్లాలో అన్ని రంగాల్లో ప్రగతి సాధించామని రమేశ్రెడ్డి అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 12,905 యూనిట్లను రూ.169.9 కోట్ల పెట్టుబడితో, పట్టణ ప్రాంతాల్లో 149 యూనిట్లను రూ.5.76 కోట్లతో వివిధ రకాల వ్యాపార సంస్థలను ప్రారంభించడం జరిగిందన్నారు. 480 ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల చొప్పున 48 లక్షలను రైతుల ఖాతాలో జమ చేయడం చేశామన్నారు.

2.70 లక్షల రైతుకు రైతు భరోసా.. కామారెడ్డి జిల్లాలో 1,01,535 మంది రైతులకు రూ.733.22 కోట్ల రుణమాఫీ చేశామన్నారు. రైతు భరోసా ద్వారా 2.70 లక్షల రైతుల ఖాతాలో రూ.216కోట్లను జమ చేశామని పేర్కొన్నారు. భూ భారతి చట్టం అమలుకు లింగంపేట మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని రమేశ్రెడ్డి తెలిపారు. మండలంలోని 23 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 4,225 దరఖాస్తులు స్వీకరించామన్నారు. వాటిపై విచారణ జరిపి లింగంపేట మండలాన్ని భూ వివిధ రహితంగా మార్చినట్లు వెల్లడించారు.

**పేదలకు ఇందిరమ్మ ఇళ్లు**

జిల్లాలోనే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాకు 11,153 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, ఇందులో 2,894 ఇళ్ల పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. 144 ఇళ్ల పనులు బేస్మెంట్ లెవల్ వరకు కాగా రూ.1.09 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. 3,889 కొత్త రేషన్ కార్డులు జిల్లాలో 3,889 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు రమేశ్రెడ్డి తెలిపారు. 45,344 మంది కుటుంబ సభ్యులను పాత కార్డుల్లో యాడ్ చేసినట్లు వివరించారు. అనంతరం ఉత్తమ సేవా పతకానికి ఎంపికైన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. వివిధ శాఖల తరపున ఏర్పాటు చేసిన స్టాల్స్, శకటాలను సందర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్,ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్,డీఎఫ్వో నిఖిత, కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి,గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యెన్కెపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మొయినాబాద్,జూన్ 02(ప్రజాక్షేత్రం):**మున్సిపాలిటీ పరిధిలోనీ యెన్కెపల్లి వార్డు ఛత్రపతి శివాజీ చౌక్ వద్ద ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సాధనలో ఉద్యమానికి ఊపిరి పోసిన జెండా,యావత్ తెలంగాణని ఉగ్రూతలూగించిన జెండా, ఆంధ్ర పెత్తందారులను పరిగెత్తించిన జెండా, ఉరకలేస్తున్న పోరు జెండాను ఉక్కు పిడికిలితో పట్టి ఈ తెలంగాణ తల్లి బానిస సంకెళ్లు తెంపిన బంగారు తెలంగాణ ప్రదాత మన కేసీఆర్. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యెన్కెపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం కుమ్మరి రాము మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవం అనేది తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ పండుగ.ఈ రోజున హైదరాబాదుతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అవతరణ ఉత్సవాలు జరుగుతాయి.మండల స్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు అందించడం జరుగుతుంది.దశాబ్దాలుగా (1969 నుండి 2014వరకు) వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకొన్నారు. ప్రత్యేక తెలంగాణ అంశంపై 2010లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసింది.ఆ ప్రతిపాదనలతో 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా,2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం లభించగా.2014,ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది.2014లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం,2014 (ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు, లేదా తెలంగాణ బిల్లు) ను ప్రవేశపెట్టింది.2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా 2014, జూన్ 2న ప్రమాణ స్వీకారం చేసిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు 17మంది మంత్రులతో తన తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాడు. తెలంగాణ ఉద్యమాన్ని ప్రాణం పోసిన ధీరుడు కేసీఆర్. ప్రాణం పోతున్న లెక్క చెయ్యని తెలంగాణ విద్యార్థుల పిడికిలి కేసీఆర్ పట్టు బిగించి సాధించిన బంగారు తెలంగాణ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెండ్యాల శ్రీనివాస్ గ్రామ అధ్యక్షులు,కుమ్మరి రాము,ఇదులకంటి రవి ఉద్యమకారుడు,చేవెళ్ల సునీల్ ఉప అధ్యక్షులు,డప్పు కరంచంద్ ప్రధాన కార్యదర్శి, మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యాన కళాశాలలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెద్దమందడి,జూన్ 2 (ప్రజాక్షేత్రం):**



శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిధిలోని పెద్దమందడి మండలంలోని మోజర్లలో గల ఉద్యాన కళాశాలలో 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ఇన్ డాక్టర్ పిడిగం సైదయ్య గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఎందరో మహనీయులు తెలంగాణ వేత్తలు విద్యార్థులు కృషి చేశారు ఆ కృషి ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థుల విభాగం ఇంచార్జ్ డాక్టర్ శంకర్ స్వామి, డాక్టర్ షహనాజ్, డాక్టర్ గౌతమి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ విద్య, నవ్య శ్వేత, భాస్కర్, నాన్ టీచింగ్ సిబ్బంది, 300 విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# అమెరికాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు**

**పెద్దపల్లి,జూన్ 02,(ప్రజాక్షేత్రం):**అమెరికాలోని డల్లాస్ నగరంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను డల్లాస్ ప్రతినిధులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్,రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్,పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ తో పాటు పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని సూచించారు.నిరుపేద వర్గాలకు గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో అండగా నిలిచిందని అన్నారు.మరో మూడేళ్లు ఓపిక పడితే తప్పకుండా మళ్లీ వచ్చేది మన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని పునరుద్ఘాటించారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, సంయమనం పాటించాలని, ధైర్యం కోల్పోకుండా ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ మొక్కవోని విశ్వాసంతో ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ మూడు సంవత్సరాలు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలని పిలుపునిచ్చారు. మన గులాబీ దళపతి కేసీఆర్ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని,చావు నోట్లో తలపెట్టి,ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా సాధించిన తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ, అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# గృహ నిర్మాణశాఖ అధికారులతో టీసీ నిర్వహించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



**ఏలూరు జిల్లా,జూన్ 2 (ప్రజాక్షేత్రం):**ఏలూరు జిల్లాలో జూన్ నెల 15వ తేదీ వరకు ఆప్షన్ 3 ఏజెన్సీ వారిగా ఇండ్ల నిర్మాణ లక్ష్యాలను సంబంధిత అధికారులకు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రికొలుసు పార్థసారథి నిర్దేశించారు. ఆదివారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి క్యాంపు కార్యాలయం నుంచి ఏలూరు జిల్లా హౌసింగ్ సిబ్బంది హౌసింగ్ లేఅవుట్ నందు ఉన్న ఆప్షన్ 3 ఏజెన్సీల గృహ నిర్మాణ ప్రగతిపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా చేశారు. ఏలూరు నుంచి జిల్లా గృహ నిర్మాణ అధికారి, పలువురు హౌసింగ్ ఇంజనీర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో ఆప్షన్ త్రీ కింద 18,849 ఇళ్లు నిర్మించవలసి ఉండగా,ఇప్పటి వరకు 3,225 ఇళ్లు నిర్మాణం పూర్తి చేశారన్నారు.రూఫ్ లెవెల్,రూఫ్ కాస్ట్ కు చేరుకున్న ఇళ్లను ఈ నెల 15 లోపు పూర్తి చేయాలని మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.జూన్ నెల 15 వ తేదీ వరకు ఆప్షన్ 3 ఏజెన్సీ వారిగా ఇండ్ల నిర్మాణ లక్ష్యాలను నిర్దేశించారు. సదరు లక్ష్యాలను పూర్తి చేయుటకు గృహ నిర్మాణ సిబ్బంది సకాలంలో మెటీరియల్స్,బిల్లులుఅందచేయవలసిందిగా మంత్రి ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ జి.సత్యనారాయణ, ఈ స్థాయిలో హౌసింగ్ ఇంజనీర్లు,సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా సమాచార శాఖ ఏలూరు వారిచే విడుదల

# అమరుల త్యాగాలతోనే తెలంగాణ ఏర్పాటు

- మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి
- తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట టౌన్ జూన్ 02(ప్రజాక్షేత్రం):** సీమాంధ్ర పెట్టుబడిదారుల కబంధ హస్తాల నుండి తెలంగాణ విముక్తి కోసం అమరుల రక్తతర్పణ, ప్రజల పోరాటాల ఫలితంగానే ఏర్పాటు జరిగిందని తెలంగాణ జై గౌడ్ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారులు, రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1969 ఉద్యమం మొదలుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగేంత వరకు ఎంతోమంది ఉద్యమకారులు అమరులయ్యారని గుర్తు చేశారు. 1969 లో సుమారు 400 మంది విద్యార్థులు అమరులు అయ్యారని గుర్తు చేశారు. 1996 97 సంవత్సరంలో మలిదశ తెలంగాణ ఉద్యమం లో బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి పోరాటం చేసిన బెల్లి లలితక్క, మారోజు వీరన్న వంటి వారు ఎంతోమంది తమ అమూల్యమైనటువంటి ప్రాణాలను కోల్పోయారని వారి త్యాగం వృధా కాదన్నారు. 2001 నుండి కేసీఆర్ సారథ్యంలో టిఆర్ఎస్ పార్టీతో పాటు వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాలు,ఉద్యమ సంఘాలు, విద్యార్థులు జేఏసీగా పోరాటం చేసి తెలంగాణ సాధించారని కొనియాడారు. వలసవాదుల పాలన నుండి విముక్తి కాబడిన తెలంగాణను ప్రభుత్వాలు మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పంతంగి వీరస్వామి గౌడ్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత



33 జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు పాలన సౌకర్యం మెరుగుపడిందని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి నీళ్లు, అభివృద్ధికి నిధులు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులు వారి జీవితాలు దుర్భరమైన పరిస్థితులు గడుపుతున్నారని వారు ఎంతో మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. మలిదశ పోరాటంలో ఉద్యమించిన ఉద్యమకారులకు ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలం కేటాయించడంతోపాటు పింఛన్ సౌకర్యం కల్పించడంతోపాటు రాజకీయ రంగంలో అవకాశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట.... రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి ఐతగాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, పట్టేటి కిరణ్, పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్, బొమ్మగాని వెంకన్న గౌడ్, ఆము, సారగండ్ల కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే సస్పెండ్ చేయండి... అందరి జాతకాలు బయటపెడతా: రాజాసింగ్ సవాల్

- సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానన్న రాజాసింగ్
- నోటీసులు కాదు, సస్పెండ్ చేయాలని డిమాండ్
- ఎవరి వల్ల పార్టీకి నష్టమో ప్రజల ముందుంచుతానని వెల్లడి
- తనకు నోటీసులు ఇస్తారన్న ప్రచారంపై రాజాసింగ్ స్పందన



**హైదరాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):** బీజేపీ పెద్దలపై ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ తనకు నోటీసులు జారీ చేయాలని యోచిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ఆయన సోమవారం తీవ్రంగా స్పందించారు. తనకు నోటీసులు ఇవ్వడం కాదు, ధైర్యముంటే తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆయన సవాల్ విసిరారు. తనను సస్పెండ్ చేస్తే పార్టీలోని కొందరి అసలు స్వరూపాలను బయటపెడతానని, అందరి జాతకాలు ప్రజల ముందు ఉంచుతానని హెచ్చరించారు. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు, నాయకత్వానికి దూరంగా ఉంటున్నారనే ఆరోపణలతో పాటు, వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారనే కారణంతో రాజాసింగ్‌కు పార్టీ షోకాజ్ నోటీసులు జారీ చేసేందుకు సిద్ధమవుతోందని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

# ఉద్యమకారుల ఊసే లేకుండా అవతరణ వేడుకలు

- ఉద్యమకారులకు గుర్తింపు ఏది
- సంగిశెట్టి క్రిస్టఫర్



**వలిగొండ,జూన్ 02(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు జరుపుకుంటున్న సమయంలో కనీసం త్యాగాలకు విలువ లేకుండా ఉద్యమకారులే ఊసే లేకుండా వేడుకలు చేయడం ఏమిటని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులు గత ప్రభుత్వం మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తే నేటికీ ఉద్యమకారుల్ల ఊసే లేకుండా అవతరణ వేడుకలు జరపడంలో అర్థం లేదని ఆయన అన్నారు. త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రమని గుర్తించుకోవాలని ఆయన అన్నారు.పోరాటాలు త్యాగాలు లేకుండా తెలంగాణ వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు.మీరు అధికారంలోకి రావడానికి రాష్ట్రం ఏర్పడడానికి ఉద్యమకారులే వారి త్యాగలే కదా అని ఆయన అన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోతే కార్యచరణ ప్రకటిస్తామని,అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుంటామని ఆయన అన్నారు.ఉద్యమకారుల ఏకైక లక్ష్యం సంక్షేమ బోర్డే అని ఆయన అన్నారు.సంక్షేమ బోర్డు సాధించేవరకు పోరాటాలు తప్పవని ఆయన అన్నారు.

# 21న ప్రధాన మంత్రి విశాఖపట్నం వస్తే పోలీసులు భద్రత కల్పించగలరా?

- సామాన్యులకు భద్రత ఇవ్వలేని పోలీస్ డిపార్ట్మెంట్
- కలెక్టర్ దృష్టికి జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసు
- నిందితుల పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం
- తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్

**విశాఖపట్నం,జూన్ 02(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం పై జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసిన విషయాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంద్ర ప్రసాద్ దృష్టికి సోమవారం ఉదయం తీసుకెళ్లినట్లు అలాగే నిందితుల పై చర్యలు తీసుకోవాలని,హోటల్ వద్ద జరిగిన సంఘటన తాలూక సిసీ ఫుటేజ్ బయట పెట్టాలని కోరినట్లు తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ తెలిపారు. కేసు డైరీ నెంబర్ 124787/IN/2025 గా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం మీద కేసు నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ తనపై దాడి జరిగి మూడు వారాలు అయినప్పటికీ పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినప్పుడు ఆయన సానుకూలంగా స్పందించారు. అయితే సిటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ చెప్పిన గాజువాక ఏసిపి, సీఐ ఆయన మాటలు కూడా లెక్క చేయడం లేదు. కేసు నమోదు చేయడంలేదు. విశాఖను బీహార్ లాగా తయారు చేశారు. గాజువాక అంతా ఒక మాఫియాలో తయారయింది. సామాన్యులకు భద్రత ఇవ్వలేని పోలీస్ డిపార్ట్మెంట్... 21న ప్రధాన మంత్రి విశాఖపట్నం వస్తే భద్రత కల్పించగలరా అనే అనుమానం వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వారి అనుచరులు వంద మందికి పైగా నా పై దాడికి పాల్పడ్డారని, గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేసినా, పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినా కేసు నమోదు చేయలేదు అన్నారు.



జిల్లా మెజిస్ట్రేట్ గా కలెక్టర్ దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మనుషుల్ని చంపేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**పల్లా ముఖ్య అనుచరుడు మురళియే ప్రధాన నిందితుడు**

పల్లా శ్రీనివాస్ ముఖ్య అనుచరుడు మురళి నా పై దాడికి సూత్రదారి అని, మిగతా వాళ్లని ప్రేరేపించి, పురిగొల్పి నా పై దాడి చేయించారని చెప్పారు. 100 మంది వరకు నా మీదకి దాడి చేసేందుకు వచ్చారన్నారు. నా పై జరిగిన హత్యాయత్నంలో ప్రసాదుల శ్రీనివాస్ ప్రమేయం కూడా వుంది అన్నారు. పల్లా శ్రీనివాస్ తో పాటు వీరి పైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఘనంగా గౌడ్ర సత్యం జన్మదిన వేడుకలు

**సత్యం కు జన్మదిన శుభాకాంక్షలు ఎమ్మెల్యే యాదయ్య**

**శంకర్ పల్లి జూన్ 02(ప్రజాక్షేత్రం):** మొకిల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడ్ర సత్యం జన్మదిన వేడుకలు ఘనంగా దాసరి నాగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గోపూలరం సర్పంచ్ పొడువు శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సత్యం పుట్టినరోజు గురించి తెలుసుకున్న పలువురు నాయకులు ఆయనకు శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాదీక్, శేఖర్, సంజయ్, సిహెచ్. వెంకట్, రాములు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





# ఆర్మూర్ సీఐ ని మర్యాదపూర్వకంగా కలసిన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

**ఆర్మూర్ జూన్ 02(ప్రజాక్షేత్రం):** ఇటీవలే నూతనంగా ఎన్నికైన నవనథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం సోమవారం ఆర్మూర్ సీఐ సత్యనారాయణ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి తమ్మి వినోద్, ఉపాధ్యక్షుడు గంధం చిరంజీవి, కోశాధికారి లిక్కి శ్రావణ్, సంయుక్త కార్యదర్శి పి ముఖేష్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన హరీష్ రావు



**రాజేంద్రనగర్,జూన్ 02 (ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావును నార్సింగి మున్సిపాలిటీ వట్టి నాగులపల్లి బిఆర్ఎస్ గ్రామ రెండవ వార్డు అధ్యక్షులు బక్కని సాయి కుమార్ జన్మదిన సందర్భంగా కలిశారు.మాజీ మంత్రి హరీష్ రావు ఆయనకు శాలువా తో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు అందించారు.

# ఐఏఎస్ అధికారి అలుగు వర్షిణిపై జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్



**హైదరాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):** ఐఏఎస్ అధికారి అలుగు వర్షిణిపై జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్ అయ్యింది. ఎస్సీ గురుకుల విద్యార్థుల పట్ల చేసిన వ్యాఖ్యలకు వెంటనే వివరణ ఇవ్వాలని ఎస్సీ గురుకులాల ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డీజీపీకి జాతీయ కమిషన్ నోటీసులు పంపింది. 15 రోజుల్లోగా వివరణ ఇవ్వకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఇదిలా ఉంటే ఎస్సీ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి ఇటీవల చేసిన కామెంట్లు దుమారం రేపాయి. గురుకుల పాఠశాలల్లో చదివే పిల్లలు రూం క్లీన్ చేసుకోవడం, టాయిలెట్లు కడగటం చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. గురుకుల పిల్లలు పోష్ ఫ్యామిలీ నుండి రాలేదని, ఎవరొచ్చి చేస్తారని అన్నారు. వాళ్ల టేబుల్ మీదకు ఫుడ్ రాదు, రోటీలు చేయాల్సిందే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారిణి చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. మరోవైపు అధికారపార్టీ నాయకులు సైతం సీరియస్ అయ్యారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఈ ఇష్యూపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనాలోచిత నిర్ణయాలతో గురుకుల సొసైటీని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు.



# సమస్యలు, అభివృద్ధి పనుల కోసం 100 రోజుల యాక్షన్ ప్లాన్ : ఎమ్మెల్యే శంకర్

**షాద్ నగర్ జూన్ 02(ప్రజాక్షేత్రం):** షాద్ నగర్ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి పనులను చేపట్టేందుకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ నిర్వహిస్తున్నట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం 100 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 100 రోజు ప్రణాళికలో భాగంగా పట్టణ ప్రజలకు అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. షాద్ నగర్ పురపాలక సంఘం నుండి సంఘం నుండి బస్టాండ్ కూడాలి వద్ద వరకు చేరుకుని స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే..!

- 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి సోనియా ఎనలేని కృషి
- చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్

**మొయినాబాద్ జూన్ 02(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్రంపై కాంగ్రెస్ అధినేత్రి సోనియాకు ఉన్న ప్రేమ ప్రత్యేకమైందనీ 2004లో కరీంనగర్ వేదికగా సోనియాగాంధీ హామీ ఇచ్చారని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ అన్నారు. మొయినాబాద్ మండల కేంద్రము జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ వేడుకల సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ కోసం 1969 నుండి జరిగిన అనేక ఉద్యమాలు, బలిదానాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేస్తామని 2004లో కరీంనగర్ వేదికగా సోనియాగాంధీ హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 2009 డిసెంబర్ 9న హోం మంత్రి చిదంబరం ద్వారా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రకటింపజేశారు. అలా తెలంగాణ ప్రజల కలను నెరవేర్చడమే కాకుండా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఆమె ఎనలేని కృషి చేశారనీ ఈ సందర్భంగా వివరించారు. తెలంగాణ ప్రజలకు ఆమె తల్లితో సమానం అని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక సాధించుకున్న రాష్ట్రంలో సామాజిక వాదం బలహీనమైందని గత పదేళ్లు స్వేచ్ఛ లేక ఎన్నో నిర్బంధాలను కుట్రలను కేసులను ఉద్యమకారులతో పాటు ప్రజలు ఎదుర్కొన్నారని ఇప్పుడు ప్రజలు కలలుగన్న సామాజిక తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సాధ్యమవుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మాలి మనయ్య, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసి లు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో చర్చలు జరపాలి

**రైతు కూలీ సంగం రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి**



**చేవెళ్ల జూన్ 02(ప్రజాక్షేత్రం):** మావోయిస్టులతో చర్చలు జరపాలి. కగార్ ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలా మధ్య భారత దేశంలో జరుగుతున్న పార మిలిటరీ దళాలను వెనుకకు రప్పించాలా మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని రైతు కూలీ సంగం రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి ఒక ప్రకటనలో చేవెళ్లలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని మూడో తేదీ నుంచి ఆరో తేదీ వరకు మండల కేంద్రాలలో జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని పదో తారీకు భారత్ బంద్ ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ 14 వ తారీకు ఇంద్ర పార్క్ లో మహాధర్నాను జయప్రదం చేయాలని వారి సందర్భంగా కోరారు.




# ఒకే సినిమా.. రెండు క్లైమాక్స్‌లు

**ఇదే నిజం, సినిమా బ్యూరో:** ఈ నెల 6 విడుదల కానున్న 'హౌస్‌ఫుల్ 5' వినూత్న రీతిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అందులో భాగంగా మరో కొత్త ప్రయోగం చేసేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. అయితే, ఏ సినిమాకైనా ఒకే క్లైమాక్స్ ఉంటుంది. కానీ, ఈ సినిమా మాత్రం రెండు వేర్వేరు క్లైమాక్స్‌లు ఉండనున్నాయి. వినూతన్న రీతిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. హౌస్‌ఫుల్ 5ఏ, హౌస్‌ఫుల్ 5బీ అనే రెండు వెర్షన్లలో ఈ సినిమాను విడుదల చేయనున్నారు. క్లైమాక్స్‌లు మాత్రమే కాదు పాత్రలు కూడా భిన్నంగా ఉంటాయని అంటున్నారు. ఇదిలా ఉంటే.. భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్‌లో అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితీష్ దేశ్‌ముఖ్, నానా పటేకర్ వంటి స్టార్ నటీనటులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుండి విడుదలైన 'ఫుగ్డీ డ్యాన్స్' వంటి పాటలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.



# నాకు బాబు పుట్టాడు.. అందుకే చేయలేకపోయా

**ఇదే నిజం, సినిమా బ్యూరో:** రైడ్ 2 సినిమాలో ఎందుకు నటించలేదని ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు హీరోయిన్ ఇలియానా సమాధానం ఇచ్చారు. అయితే, తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో ముచ్చటిస్తూ నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. ఈ క్రమంలో ఓ అభిమాని ఓ ప్రశ్న వేశాడు. రైడ్ 2 సినిమాలో ఎందుకు నటించలేదని ఇలియానాను ప్రశ్నించాడు. ఈ విషయమై ఆమె ఆన్సర్ ఇచ్చారు. ప్రస్తుతం తాను సినిమాలను ఎంతగానో మిస్సవుతున్నట్లు చెప్పుకొచ్చారు. అయితే, రైడ్ 2 మూవీ ఆఫర్ మొదటగా తనకే వచ్చిందని తేల్చి చెప్పారు. కానీ, అదే సమయంలో తనకు బాబు పుట్టడంతో ప్రాధాన్యతలు పెరిగి ఆ సినిమాను చేయలేకపోయానని అన్నారు. అదేవిధంగా మరో అభిమాని అడిగిన ప్రశ్నకు కూడా ఆమె సమాధానం ఇచ్చారు. భవిష్యత్ లో సినిమాల్లోకి వచ్చే అవకాశం ఉందా అని అడిగారు. దీనిపై స్పందించిన ఇలియానా తప్పకుండా అంటూ ఆన్సర్ ఇచ్చింది.

# ఆమీర్ ఖాన్ షాకింగ్ కామెంట్స్

**ఇదే నిజం, సినిమా బ్యూరో:** బాలీవుడ్ హీరో ఆమీర్ ఖాన్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక రకంగా చెప్పాలంటే సినిమాల్లో తన రిటైర్మెంట్ ను ప్రకటించేశారని చెప్పాలి. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. 'మహాభారతం' ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ.. ఆ చిత్రం తన చిన్నప్పటి కల అని అన్నారు. ప్రపంచంలో ఉన్న ప్రతీ భావోద్వేగం, ప్రతి మానవ సంబంధం మహాభారతంలో కనిపిస్తుందన్నారు. ఆ సినిమా తన కెరీర్‌లో చివరి సినిమా కూడా కావొచ్చు అంటూ ఆయన వ్యాఖ్యానించారు. అటువంటి గొప్ప కథ తరువాత తనకు ఇంకా ఏం చేయాలో కూడా అర్థం కాని పరిస్థితి అంటూ చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యలపై స్పందిస్తున్న అభిమానులు ఆమీర్ ఖాన్ ఇప్పుడు రిటైర్మెంట్ ప్రకటించొద్దని సలహా ఇస్తున్నారు. మరికొన్ని సినిమాలను తేయాలంటూ వారు కోరుతున్నారు.





# పుట్టడమే విలన్ పోలికలతో పుట్టా

**ఇదే నిజం, సినిమా బ్యూరో:** ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా భారీ గుర్తింపు తెచ్చుకుంటున్న జగపతి బాబు సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టీవ్ గా ఉంటాడు. అయితే, తాజాగా ఆయన ఓల్డ్ ఫోటోను షేర్ చేసి ఇంట్రెస్టింగ్ కామెంట్ చేశాడు. తన ఇన్ స్టా అకౌంట్ లో తన పాత ఫోటోను, అదేవిధంగా ఇప్పటి ఫోటోను జత చేసి పోస్ట్ చేశాడు. దానికి ఓ ఇంట్రెస్టింగ్ కామెంట్ కూడా జోడించాడు. 'ఇప్పుడు అనిపిస్తోంది.. పుట్టడమే విలన్ పోలికలతో పుట్టాను అని' అంటూ అందులో రాసుకొచ్చాడు. ఈ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది. ఇదిలా ఉంటే.. జగతపతి బాబు ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్రలతో ఫుల్ బిజీ బిజీగా ఉన్నారు. ఎట్ ప్రజెంట్ గా 'పెద్ది' మూవీలో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330